WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూలై 25, 2024 | సంపుటి - 20 | సంచిక 315 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## అగ్నిప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతి

### హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో విషాదం

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలోతీవ్ర విషాదం చోటుచేసుకున్నది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జియాగూడలోని వెంకటేశ్వరనగర్ ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృతిచెందారు.

తరువాయి2లో..




## కేంద్రం ఏమిచ్చింది... గాడిద గుడ్డు!

### బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### నగరంలో కాంగ్రెస్ ఫ్లెక్సీల వార్

కేంద్ర బడ్జెట్`2024లో తెలంగాణ రాష్ట్రాని అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చింది..? గాడిద గుడ్డు' అంటూ వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

4లో..

## కొరడా ఝుళిపిస్తున్న 'మా'

### అవమానకర కంటెంట్ ప్రసారం

### పలు యూట్యూబ్ ఛానళ్లపై వేటు

**హైదరాబాద్,జూలై24(నినాదం):**

'మా' సినిమా కళాకారులపై అసభకరమైన,అవమానకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేసినందుకు గాను 25 యూట్యూబ్ ఛానెళ్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ అణిచివేతలో భాగంగా 'మా' మరో అడుగు ముందుకు వేసింది. తాజాగా అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న 18 యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) తెలిపింది. ఈ మేరకు మా రద్దు చేసిన ఆ యూట్యూబ్ ఛానళ్ల వివరాలను సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.

2లో..

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ

### బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంతరం శాసనసభ నేటికి వాయిదా పడిరది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

### అసెంబ్లీలో తీర్మానంపై చర్చలో

# మాటల యుద్ధం

### కెసిఆర్‌ను ఏకిపారేసిన సిఎం రేవంత్

### బిజెపితో పదేళ్లు అంటకాగి అన్యాయం చేశారని విమర్శలు

కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తెలంగాణ శాసన సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భారాస ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. అవగాహనా రాహిత్యంతో కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు 'మాకు జవాబు చెప్పండి చాలు. మీకు కేసీఆర్ అవసరం లేదు' అని కేటీఆర్ వ్యాఖ్యానించడంతో సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.





'తండ్రి పేరు చెప్పుకొని నేను మంత్రిని కాలేదు. కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యా. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నా. అంతకంటే దారుణం అని సీఎం రేవంత్ అన్నారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ 'రేవంత్ పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చు' అని వ్యాఖ్యానించారు. దానికి రేవంత్ మళ్లీ కౌంటర్ ఇస్తూ 'పేమెంట్ కోటాలో సీఎంను కాలేదు. మొన్న భారాస నేతలు దిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారు' అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ స్పందిస్తూ 'మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? సభా నాయకుడు అలా మాట్లాడొచ్చా?' అని ప్రశ్నించారు.

**హైదరాబాద్,జూలై24(నినాదం):**

సీఎం రేవంత్ మాట్లాడుతూ కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 'మాకేమీ అక్కర్లేదు.. మీ ప్రేమ చాలని చెప్పిన మనిషి కేసీఆర్. విద్యుత్‌పై రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక విధానమే లేదు. రూ.7లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిపోయారు. భారాస పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసింది. గత ప్రభుత్వ పరిపాలనలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. మీరేం చేశారో చూశాకే ప్రజలు తీర్పు ఇచ్చారు. భారాసకు అసెంబ్లీలో వచ్చిన మెజారిటీ లోక్‌సభ ఎన్నికల్లో రాలేదు. లోక్‌సభలో గుండుసున్నా దక్కినా తీరు మారకుంటే ఎలా?ఇప్పటికైనా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం మాట్లాడాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు. అనంతరం కేటీఆర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చర్చను సమర్థిస్తున్నట్లు తెలిపారు. 'విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడాం.

2లో..



సౌకర్యంగా లేదని అధికారులు తిరస్కరించిన రామగుండంలోని ఓ భవనం

# ఇచ్ఛంత్రం

## రిజిస్ట్రేషన్ శాఖలో ఇష్టారాజ్యం

- పెద్దపల్లిలో రామగుండం కార్యాలయం
- అధికారులకు వరం, ప్రజలకు అదే భారం
- రాకపోకలకు తప్పని వ్యయ, ప్రయాసలు
- అక్కడ భవనం అద్దెకు ఎవరూ ఇవ్వలేదట!

రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల తీరు ఆపరేషన్ సక్సెస్ పేషెంటు డెడ్ అన్న చందంగా మారింది. పెద్దపల్లి జిల్లా రామగుండం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం దీనికి తార్కాణంగా నిలిచింది. దూర భారం తగ్గించి ప్రజలకు అందుబాటులో సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రామగుండంకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేసింది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్లు భవనం లేదనే కారణంతో అధికారులు మిన్నకుండిపోయారు.

02

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):**

రామగుండంలో ఏర్పాటు చేయాల్సిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పెద్దపల్లిలోనే గత 15 నెలలుగా కొనసాగిస్తున్నారు. తమ ప్రాంతానికి ఓ కార్యాలయం మంజూరైతే సేవలు చేరువవ్వాలేగాని,పాత భవనంలోనే మరో కుర్చీ పెరిగిందని, ఇదేం ఇచ్ఛంత్రమోనని రామగుండం ప్రజలు పెదవి విరుస్తున్నారు. రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలు గతంలో పెద్దపల్లి సబ్ రిజిష్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉండేవి. రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెరగడం, ప్రజలకు దూర భారం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రామగుండానికి సబ్ రిజిస్టార్ కార్యాలయం మంజూరు చేసింది. దీంతో పెద్దపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయ పరిధి విభజన జరిగింది. దూర భారం, వ్యయ ప్రయాసలు తగ్గుతాయని మూడు మండలాల ప్రజలు భావించారు. కానీ అధికారుల తీరు వల్ల అదేమి జరగలేదు.

### పేరే కొత్త అంతా పాతే..

పెద్దపల్లి రిజిష్ట్రార్ కార్యాలయం నిర్వహిస్తున్న భవనంలోని ఓ గదిలో రామగుండం కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రజలకు కొత్తగా కలిగిన సౌకర్యమైతే ఏమీ లేదు.పేరు మారిందే తప్ప అంతా పాత కథే. కనీసం భవనం మార్పు కూడా జరగలేదు. ఇదంతా రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం విశేషం. ప్రజల ఇబ్బందులు విస్మరించారనడానికి ఇదే నిదర్శనం.




## నన్ను చంపేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ కుట్ర

### క్రైమ్ బ్రాంచ్ పోలీసుల ఎదుట సల్మాన్ వాంగ్మూలం



**ముంబయి, నినాదం:**

నన్ను, నా కుటుంబాన్ని చంపేందుకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కుట్ర పన్నినట్లు తెలుస్తోందని బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు. ఆ క్రమంలోనే తన ఇంటిపై కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసుల ముందు ఆయన వాంగ్మూలం ఇచ్చారు.

02

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ
- కేంద్రం తీరు తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ
- నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన
- తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్

**హైదరాబాద్,జూలై24(నినాదం):**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసన సభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

2లో..

## గతంలో కాంగ్రెస్ ఇలాగే చేసింది

- బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల్ర పేర్లు ప్రస్తావించడం అసాధ్యం
- రాజ్యసభలో విపక్షాల విమర్శలపై నిర్మల కౌంటర్
- బడ్జెట్ తీరుపై విపక్షాల నిరసన



**న్యూఢిల్లీ, నినాదం:**

కేంద్ర బడ్జెట్ విపక్షాపూరితంగా ఉందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.

తరువాయి2లో..

## కమలా హ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

**డెమోక్రటిక్ అభ్యర్థిత్వత్వం దాదాపుగా ఖరారు**

**పోరాడితేనే విజయం దక్కుతుందన్న కమలా**



**వాషింగ్టన్:**

అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్న అమెరికా ఉపాధ్యక్షురాలు తొలి ప్రసంగం చేశారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అన్న ఆమె.. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్ల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ దాదాపు ఖరారైనట్లే. పార్టీల మెజార్టీ నేతలు ఆమెకు మద్దతు ప్రకటించడంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల అనంతరం తొలిసారిగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

తరువాయి2లో..

## ఎపిలో అరాచాక పాలనకు నిరసనగా జగన్ ధర్నా

**మద్దతు ఇచ్చిన ఇండియా కూటమి పార్టీలు**

**ధర్నాలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్**

**మద్దతు ఇచ్చిన పార్టీలకు జగన్ కృతజ్ఞతలు**

వివరాలు 2లో..

# అసెంబ్లీలో తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం

**మొదటిపేజీ తరువాయి**

మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేశాం. రాష్ట్ర హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతాం. యాచిస్తే ఏమీ రాదు.. శాసించి సాధించుకోవాలి. ఢిల్లీ తత్వం ఇంతకాలానికి కాంగ్రెస్‌కు బోధపడిరది. భాజపాకు వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బంది కేంద్ర వివక్షను ఎండగట్టడంలో మేం సహకరిస్తాం. గతంలో కేంద్రం సాయం చేయకపోయినా ఎంతో అభివృద్ధి చేశాం. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారు. చిన్న వయసులోనే సీఎం అయ్యారు. కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకూ మేం మద్దతివ్వలేదు. దళితుడు రాష్ట్రపతి, తెలుగు బిడ్డ ఉపరాష్ట్ర అభ్యర్థులుగా అయ్యే సమయంలో మద్దతిచ్చాం. కేసీఆర్‌ను కాదు.. ధైర్యముంటే మోదీని తిట్టండి. ఎన్నికలకు ఆరు నెలల ముందు రాజకీయాలు చేద్దాం. ఎన్నికల తర్వాత నాలుగున్నరేళ్లు ప్రజల గురించి ఆలోచిద్దాం. ఏం చేసినా బహిరంగంగానే చేశాం.. చీకటి ఒప్పందాలు మాకు అలవాటు లేదు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వకుంటే మేమేం చేస్తాం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదు. ఎవరో పత్రికల్లో రాసినదాన్ని పట్టుకుని సభలో మాట్లాడితే ఎలా? కేటీఆర్ సభతోపాటు రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస వాళ్లలా ఏది పడితే అది చేసేవాళ్లం కాదు. సింగరేణి అంశంపై చర్చించేందుకు మేం సిద్ధం అని భట్టి స్పష్టం చేశారు.తెలంగాణలో శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగని చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉండి సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడిరచడంపై కేటీఆర్ విమర్శించగా.. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉందని.. బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చకు అనుమతించాలని కోరామని.. సభకు లేట్‌గా వచ్చిన సభ్యుడు అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అన్నారు. నాలుగు కోట్ల తెలంగాన ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారంటే రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష సభ్యులు వివాదాల జోలికి వెళ్లకుండా స్జబెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు. సభలో ముఖ్యమైన అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు సభను కేటీఆర్ తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గాలివాటం మాటలను సభలో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా ప్రతిపక్షం తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ఢల్లీి వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నారని.. సభలో ఆ చీకటి ఒప్పందాల గురించి చెప్తారా.. లేదా బడ్జెట్‌పై ఇంకేమైనా వాళ్ల అభిప్రాయం చెబుతారో తెలుసుకోవడానికి చర్చను ప్రారంభించామన్నారు. ఇప్పటిరవకు కేటీఆర్ పేమెంట్‌కోటా అనుకున్నానని.. కానీ ఇప్పుడే ఆయన అబ్సెంట్ ల్యాండ్ లార్డ్ అని తేలిందన్నారు. మా నాన్న మాకు చదువు లేకపోయినా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తాము స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగామన్నారు. జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేశానని.. తాను తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రి అవ్వలేదన్నారు. అవతలి వారిని కించపర్చాలనే ఉద్దేశంతో అహంకారపూరితంగా మాట్లాడటం సరికాదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేంద్రంలోని మోదీ తీసుకున్న అన్ని నిర్ణయాలకు మద్దతు తెలిపారన్నారు. జీఎస్టీ, రైతు చట్టాలపై కేంద్రంలో బీజేపీకి కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. తెలంగాణను అప్పులలోకి నెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మోదీతో పదేళ్లపాటు స్నేహం చేసిన కేసీఆర్.. ఇప్పుడు కాంగ్రెస్‌ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తెలంగాణ హక్కుల కోసం మాట్లాడితే ప్రజలు విశ్వసిస్తారని.. లేదంటే ప్రజలు బీఆర్ఎస్ నాయకులను క్షమించబోరన్నారు. ఎన్నో రకాల జబ్బులు ఉన్న వ్యక్తి.. నేను ఎంతో ఆరోగ్యంగా ఉన్నా.. తనకు పెళ్లికి పిల్ల కావాలని అడిగినట్లు బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి పాపాలు పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసినట్లు బీఆర్ఎస్ పరిస్థితి ఉందన్నారు.






## కమలా హ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. దేశ భవిషత్తు కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని తెలిపారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్ద పెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలు జరుపుతున్నారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చిన వారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కానీ, మా పార్టీ అలా కాదు. మేం ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నాం. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే మాకు 24 గంటల్లోనే (హారిస్ అభ్యర్థి అవుతారన్న వార్తల తర్వాత) భారీ ఎత్తున విరాళాలు అందాయి. ప్రజల మద్దతుతోనే అది సాధ్యమైంది. ప్రజా ప్రయోజనాలే తొలి ప్రాధాన్యంగా మేం పాలన అందిస్తాం అని కమలా హారిస్ తెలిపారు. ఈ దేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. అమెరికన్ల భవిష్యత్తు తరాల కోసం, స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం. అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలి. మాతృత్వపు స్వేచ్ఛను మేం గౌరవిస్తాం. తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుంది. వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం అని హారిస్ అన్నారు. పోరాడినప్పుడే విజయం దక్కుతుంది అని పేర్కొన్నారు.

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారు
మహాలక్షి పథకంతో కార్మికుల పెరిగిన భారం
ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్ రావు

హైదరాబాద్:
ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటీ? అన్నప్పుడు లేదండీ అన్నారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం వచ్చి ఎనిమిదో నెల జరుగుతున్నది. ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి.. నియమితరోజు ప్రకటించడం అవుతుందా? అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన పక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారు. ఎనిమిది నెలల సమయం సరిపోదా?' అంటూ ప్రశ్నించారు. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి.. విస్తరిస్తాం.

# ఇచ్చంత్రం!

**మొదటిపేజీ తరువాయి**

### తప్పని దూర భారం....

2023 ఏప్రిల్ ఒకటి నుంచి రామగుండం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ కార్యకలాపాలు మొదలయ్యాయి. సంబంధిత అధికారులు మాత్రం కార్యాలయాన్ని పెద్దపల్లిలోనే ఏర్పాటు చేశారు. దీంతో రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల ప్రజలు గత మాదిరిగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనులకోసం మళ్లీ పెద్దపల్లి కే వెళ్లాల్సి వస్తోంది. దాదాపు 30 కిలోమీటర్లు ఉండటం మూలంగా వ్యయ, ప్రయాసలు తప్పడం లేదు. ఒక రోజులో పని కాకుంటే మరో రోజు వెళ్లాల్సి వస్తోంది. స్థలాలు, ఇళ్లు, ఇతర ఆస్తుల క్రయ,విక్రయానికి సంబంధించి ఒక్క రిజిస్ట్రేషన్ కోసం యజమాని, కొనుగోలు చేసిన ఇద్దరితోపాటు మరో ఇద్దరు సాక్షులతో కలిపి నలుగురు రామగుండం నుంచి పెద్దపల్లికి వెళ్లాల్సి ఉంటుంది. దీనివల్ల రాకపోకల ఖర్చులు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 2956 స్థలాలు, ఇళ్ల రిజిష్ట్రేషన్ లుజరిగాయి. ఈ లెక్కన రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల నుంచి సుమారు 12 వేల మంది పెద్దపల్లి వెళ్లాల్సి వచ్చింది. అలాగే ఇప్పటివరకు 741 వివాహ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వీటి కోసం దాదాపుగా 5వేల మంది మూడు మండలాల నుంచి పెద్దపల్లి వెళ్లారు. ఈ లెక్కన ఖర్చు ఎంతో ఊహించవచ్చు. సమయం, వ్యయ, ప్రయాసలు, దూరభారం వంటి ఇబ్బందులు అనుభవించే వారికి మాత్రమే అర్థమవుతాయి.

### అద్దె భవనాలు దొరకలేదట..

బైఫరికేషన్ తర్వాత రామగుండంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఏర్పాటుకు భవనాల కోసం అన్వేషించారు. మున్సిపల్ కార్యాలయం తో పాటు షాపింగ్ కాంప్లెక్స్ లో గదులు కేటాయించేందుకు అక్కడి అధికారులు సంసిద్ధత వ్యక్తం చేసినా, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు సౌకర్యంగా లేవన్నారని తెలిసింది. మరి ఇప్పుడు పెద్దపల్లిలో నిర్వహిస్తున్న కార్యాలయం గది ఎలా ఉందో అక్కడికి వెళ్లిన వారందరికీ తెలియనిదేమీ కాదు. మరోవైపు రామగుండం ప్రాంతంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే రామగుండంలో ఏర్పాటు చేయాల్సిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అద్దె భవనమే దొరకలేదని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోదని ప్రైవేట్ భవనాల యజమానులు ఇవ్వలేదని సబ్ రిజిష్ట్రార్ ప్రియాంక తెలిపారు. పత్రికా ప్రకటనలు కూడా ఇచ్చామని చెప్పుకొచ్చారు. నెలన్నర క్రితం రామగుండం పాత ఎంపీడీవో కార్యాలయం తమకు కేటాయించారని,రెనోవేషన్ అవుతుందన్నారు. త్వరలోనే పెద్దపల్లి నుంచి అక్కడికి కార్యాలయం తరలిస్తామన్నారు.ఏది ఏమైనా భవనం దొరకలేదనే సాకుతో రిజిష్ట్రేషన్ కార్యాలయవిషయంలో ప్రభుత్వ ఉద్దేశం,రామగుండం ప్రాంత ప్రజల ఆకాంక్షను నీరుగార్చటం సరికాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.




# ఎపిలో అరాచాక పాలనకు నిరసనగా జగన్ ధర్నా

న్యూఢిల్లీ:

ఏపీలో అరాచకాలు జరుగుతున్నాయంటూ..అందుకు నిరసనగా ఢల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆందోళనకు దిగారు. జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్, వీడియో ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. వైసీపీ ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మద్దతు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ సంజయ్ రౌత్ కూడా వైసీపీ ధర్నాకు మద్దతు పలికారు. సాయంత్రం ధర్నా ముగించారు. ఈ సందర్భంగా ఢల్లీలో వైసీపీ ఆందోళనకు హాజరైన ప్రతి ఒక్కరికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాజరుకాకపోయినా మద్దతు తెలిపిన వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జంతర్ మంతర్‌లో జరుగుతున్న వైసీపీ ఆందోళనకు ఇక్కడికి వచ్చి మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను చూసి సంఘీభావం తెలిపిన పార్టీల నేతలకు కృతజ్ఞతలు అని చెప్పారు. ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకుపడ్డారు. ఏపీలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హేయమైన పనులపై జర్నలిస్టులు ఇకనైనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. కాగా.. గత రాత్రే ఢల్లీకి చేరుకున్న జగన్.. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. అలాగే మరో మూడు రోజుల పాటు ఢల్లీలోనే వైసీపీ అధినేత ఉండనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్‌లను జగన్ కోరారు. వీరిని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను కేంద్ర పెద్దలకు వివరించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.జగన్ ధర్నాకు జాతీయ స్థాయిలో మద్దతు లభించింది. ఇండియా కూటమిలోని పలు పార్టీల నేతలు ఈ దాడులను ఖండిరచి జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీ నిరసనకు జాతీయస్థాయిలో 8 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. సమాజ్‌వాదీ, ఐయూఎంఎల్, అన్నాడీఎంకే, శివసేన.. టీఎంసీ, జార్ఖండ్ ముక్తిమోర్చా, వీసీకే, ఆప్ పార్టీల నాయకులు జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీకి మద్దతు తెలిపినవారిలో సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, తృణమూల్ కాంగ్రెస్ నుండి నదీముల్ హక్, అన్నా డీఎంకే నుండి తంబీ దురై వంటి కీలక నేతలు ఉన్నారు. వైసీపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండిరచిన నేతలు విపక్షాలపై దాడులు, అరాచకాలు సంప్రదాయం కాదని హితవు పలికారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు. ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకు ముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తామను ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఎ, `లోర్ లీడర్ గా పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.

## అగ్నిప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతి

అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నీచర్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను మార్పాలనుకునేలోపే పై అంతస్తులకు వ్యాపించాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన ఏడు కుటుంబాల వారిని రక్షించారు. అయితే రెండో సఅంతస్తులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసలు ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పదేండ్ల బాలిక శివప్రియ మరణించగా, మరికొద్ది సేపటికే ఆమె తండ్రి శ్రీనివాస్ కూడా మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు

## కొరడా ఝుళిపిస్తున్న 'మా '

ఆ క్రమంలో..' మా అసోషియాన్ తరపున, మేము అన్ని యూట్యూబర్‌లు మరియు సోషల్ మీడియా ట్రోలర్‌లను గమనించవలసిందిగా కోరుతున్నాము అంటూ స్పెషల్ రిక్వెస్ట్ హెచ్చరిక జారీ చేసింది. 'మా' సినిమా వాళ్ళ కుటుంబాలకు పరువు నష్టం కలిగించే ట్రోల్ వీడియోలను సైబర్ క్రైమ్ కార్యాలయానికి నివేదించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇప్పటివరకు ఎటువంటి అసభ్యకరమైన వార్తలున్న, ఫొటోస్ ఉన్న దయచేసి వెంటనే మీ ఛానెల్‌లు మరియు ప్రొగ్రాల్‌ల నుండి ఆ కంటెంట్‌ను తీసివేయండి' అంటూ ట్విట్టర్ చీ ద్వారా పోస్ట్ చేసింది. ఇకపోతే తాజాగా మా రద్దు చేసిన ఛానల్లలో 'బ్రహ్మి ట్రోల్స్ 3.0', 'టీకే క్రియేషన్స్', 'డాక్టర్ ట్రోల్స్', 'ట్రోలింగ్ పోరడు', 'అప్‌డేట్ ట్రోల్స్' వంటివి రద్దు చేయబడిన యూట్యూబ్ ఛానల్స్ జాబితాలో ఉన్నాయి. ఇటీవలే నటీనటులపై ట్రోలింగ్ చేస్తున్న యూట్యూబర్లపై మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు చేసింది. అసోసియేషన్ తరపున శివబాలాజీ, రాజీవ్ కనకాల, సీనియర్ నటుడు శివకృష్ణలు డీజీపీని కలిసి తమ ఫిర్యాదును అందజేశారు. 'అణచివేత మొదలైంది. నటీనటులు, వారి కుటుంబాలు మరియు వ్యక్తిగత దాడుల గురించి అవమానకరమైన వ్యాఖ్యలను పోస్ట్ చేసినందుకు..పలు యూట్యూబ్ ఛానెల్‌లు రద్దు చేయబడ్డాయి.ఇది ప్రారంభం మాత్రమే.భవిష్యత్‌లో ఇలాంటి ఛానళ్లపై చర్యలు కొనసాగుతాయని' ఎక్స్‌వేదికగా మా ఇదివరకే పోస్ట్ చేసింది.

## గతంలో కాంగ్రెస్ ఇలాగే చేసింది

వివక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారంనాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. చాలా రాష్ట్రాలు పేర్లు మంత్రి ప్రస్తావించ లేదని, కేవలం రెండు రాష్ట్రాల పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశపెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు' అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్ధన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారంనాటి బడ్జెట్ లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్టా? అని ప్రశ్నించారు. తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా? అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటుచేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని మంత్రి ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ 'ఇండియా' కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారంనాడు నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్‌అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ డోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.



## నన్ను చంపేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ కుట్ర

ఈ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ ఖాన్ ఇంటిపై కొందరు దుండగులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి పోలీసులు 1700లకుపైగా పేజీలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కాల్పులు జరిగిన ఏప్రిల్ 14వ తేదీన ఇంట్లోనే ఉన్నానని, తూటాల శబ్దంతోనే నిద్రలేచానని సల్మాన్ అందులో పేర్కొన్నారు. తెల్లవారుజామున 4.55కు ఇద్దరు సాయుధ దుండగులు బైక్‌పై వచ్చి, మొదటి అంతస్తు బాల్కనీపై కాల్పులు జరిపిన విషయాన్ని బాడీగార్డ్ వచ్చి తనకు చెప్పినట్లు వివరించారు.తన తోపాటు తన కుటుంబంపై గతంలోనూ దాడి ప్రయత్నాలు జరిగాయని ఖాన్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి బాంద్రా పోలీస్ స్టేషన్‌లో తన బాడీగార్డ్ ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ దాడులకు తామే బాధ్యులమంటూ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, అతడి సోదరుడు అన్మోల్‌లు ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన విషయాన్ని పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు.



## ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే

కెసిఆర్ సిద్దమా అని ప్రశనించిన సిఎం రేవంత్
కెటిఆర్, హరీష్ రావుల ప్రశ్నకు సమాధానం

హైదరాబాద్:
రాష్ట్రానికి నిధుల కోసం ఢిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టె కొనలేదు. అగ్గిపెట్టె మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడిరచాయి. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు.

# యూనిఫామ్ వేసుకు రాలేదని



**కోదాడ,జూలై 24 (నినాదం న్యూస్):** స్కూల్‌కి యూని ఫామ్ వేసుకు రాలేదని విద్యార్థినిపై కోదాడ పట్టణం లోని గ్రేస్ వాల్యూ ఐడియల్ స్కూల్ ప్రిన్సిపాల్ తమ పాపను విచక్షణ రహితంగా కొట్టిందని అనంతగిరి మం డలం అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి మురళి ఆరోపించారు. ఇదే విషయమై చరవాణి ద్వారా విద్యా ధికారికి సైతం ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల పాప యూనిఫామ్ వేసుకో లేకపోయిందని, కనీసం కారణం అడగకుండా కొట్ట డంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇదే విషయమై కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ స్పందిస్తూ... జరిగిన విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకి నిరాశనే మిగిల్చింది

## కేసముద్రం మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్



**కేసముద్రం, జులై 24 (నినాదం న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మల సీతారమన్, 48,21, 000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ ఉత్తరాది రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పెద్దపీట వేశారు అని మాజీ ఎంపీపీ చంద్రమోహన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పదకొండవసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఉందా లేదా అనే అనుమానం ఇక్కడి ప్రజలకు కలుగుతుంది అని వారు వాపోయారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరచిన హామీలను అమలు చేసి తెలంగాణకి న్యాయం చెయ్యాలని అనేక సార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం ఇక్కడి ప్రజలకు తెలియనిది కాదు కనీసం ఈసారి అయిన బడ్జెట్ మన తెలంగాణ రావలసిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అదేవిధంగా పోలవరం కోసం ప్రత్యేక నిధులు పెట్టినట్లు, తెలంగాణలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధుల కేటాయిస్తారు కావచ్చునని, అలాగే ఆంధ్రప్రదేశ్ కోసం విశాఖపట్నం, చెన్నై, ప్రకాశం జిల్లా నుండి బెంగు ళూరు వరకు పారిశ్రామిక కారిడార్ల కోసం ఈబడ్జెట్ లో ప్రస్తావించినట్లు, తెలంగాణకు కూడ ఎప్పటినుండో అడుగుతున్నా పారిశ్రామిక కారిడార్ల కోసం ప్రత్యేక నిధులు ఇస్తారు కావచ్చు అనీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఎదురు చూసినారు, కానీ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల మీద ఎంత కక్ష్య ఉందో తెలియదు కానీ బిజెపి నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఈ బడ్జెట్ నిట్ట నిలువుగా ముంచింది అని చంద్రమోహన్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బడేబాయి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇద్దరు కలిసి ఇక్కడి ప్రజలకు గాలికి వదిలేశారు. ఇక్కడి నుండి చెరి యెనిమిది స్థానాలు గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల కోసం బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడ సాధించాలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అవుతాయి అనేది కేంద్ర ప్రభుత్వం ప్రవే శ పెట్టిన బడ్జెట్ ద్వారానే తెలుస్తుంది, స్వీయ రాజకీ య అస్తిత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్న విషయం తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యింది అని ఆయన తెలిపారు గులాబీ సైనికులు ఎంపీ లుగా పార్ల మెంట్లో ఉంటే కేంద్రం ప్రభుత్వానికి గట్టిగా ఇక్కడి ప్రజల గోంతుకగా తమ వాణిని భాణిని బలంగా విని పించే వాళ్ళని తాజా మాజీ ఎంపీపీ చంద్రమోహన్ అన్నారు.

## శుక్రవారం నుండి అన్ని మున్సిపాలిటీలలో

# ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలి

- మున్సిపాలిటీలు పారిశుధ్యంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి
- తాగు నీటి పైప్ లైన్ లీకేజీలు వెంటనే అరికట్టాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**నల్గొండ బ్యూరో, జులై 24(నినాదం న్యూస్):** ఈనెల 26 నుండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో "ఇంటింటి జ్వర సర్వే" నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మున్సి పల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహిం చారు. " ఇంటింటి జ్వర సర్వే"లో భాగంగా తక్షణమే మెప్మా సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేయాలని ,ఈ బృందాలకు గురువారం శిక్షణ ఇవ్వాలని, శుక్రవారం నుండి సర్వే ప్రారంభించాలని అన్నారు.బృందాలు ఇంటింటికి తిరగాలని, పూర్తి వివరాలు సేకరించాలని, ఎవరికైనా జ్వరం ఉన్నట్టు గుర్తించినట్లయితే చికిత్స తో పాటు, ప్రతిరోజు వారి ఆరోగ్యం ఎలా ఉందో కనుక్కోవాలని, ప్రజలు జ్వరం వచ్చినప్పటికి నిర్లక్ష్యంగా ఉండకుండా డాక్టర్ దగ్గరికి వెళ్లి మందులు వాడే విధంగా అవగాహన కల్పించాలని ,"ఇంటింటి జ్వర సర్వే" లో అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఇంటింటి జ్వర సర్వేతో పాటు, దోమల వ్యతిరేక కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గడ్డి కోత యంత్రాలను విరివిగా వినియోగించాలని,నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, శానిటేషన్ విషయంలో ఎట్టి పరిస్థితులలో రాజీ పడవద్దని, వచ్చేవారం నుండి తాను మున్సిపాలిటీలలో తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. మున్సిపాలిటీ లలో తాగు నీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టాలని, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ,ఎక్కడైనా మరమ్మతులు వచ్చినట్లయితే వెంటనే చేయించాలని అన్నారు. కంచె లేని ట్రాన్స్ఫార్మర్లకు తక్షణమే కంచెలు ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రాణ హాని జరగరాదని, వీధిలైట్లకి ఇన్సులేషన్ ఫెయిల్ కాకుండా చూసుకోవాలని, తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలు గుర్తించి ప్రమాదం జరగకుండా తొలగించాలని, ఇండ్లపైన, ఇళ్లకు దగ్గరగా వెళ్లే విద్యుత్ వైర్లకు వాటి నుండి ప్రమాదం జరగకుండా పైపుల లాంటివాటీని తోడిగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, వెంటనే అన్ని మున్సిపాలిటీలలో నూటికి నూరు శాతం పై విషయాలన్నీ అమలయ్యేలా చూడాలని మున్సిపల్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. "మహిళా శక్తికి" అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, యూనిట్లు విజయవంతంగా నడిచే విధంగా చర్యలు చేపట్టాలని, ముందుగా యూనిట్ల ఏర్పాటుపై విశ్లేషణ చేయాలని, వాణిజ్య ప్రదేశాలలో మహిళ శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, అన్ని మున్సిపాలిటీలలో కనీసం ఒక్క క్యాంటీన్ అయిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వనమహోత్సవం ఉద్దేశ్యం నెరవేరేలా మొక్కలు నాటాలని,పొడవాటి, పెద్దగా కనిపించే మొక్కలు నాటి వాతావరణంలో మార్పు కనిపించేలా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు,వాటి సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు శుభ్రంగా ఉండేలా చూడాలని ,సిబ్బంది సమయ పాలన పాటించాలని, పని నిమిత్తం మున్సిపల్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సరైన విధంగా సమాధానం ఇవ్వాలని, సమస్య పరిష్కారం కాకపోతే స్పష్టంగా తెలియజేయాలని, పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలని అన్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర,డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్లు,డిపిఎం మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.

# కేంద్ర ప్రభుత్వానిది ఇదేం దమననీతి

- కరీంనగర్‌కు ఒక్క ప్రాజెక్టు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్ తెలంగాణ ఏం తప్పు చేసింది..? బిజెపి ఎంపీలు చెప్పాలి
- కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్,జులై 24(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఏపీ బీహార్ కు వరదలాగా నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి బురద చూపారని కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి ఒకరకంగా ఇంకో రాష్ట్రానికి ఒక రకంగా ధమన నీతికి పాల్పడడం సరైంది కాదని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలకు సమాన రీతిలో బడ్జెట్లో కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ కేటాయింపులపై కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు గారు స్పందించారు.తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యం అన్నారు. ఏ ఒక్క ప్రాజెక్టుకు కేటాయింపులు జరపకపోవడం దారుణమని పేర్కొన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీ లను గెలిపించినా ఒక్క ప్రాజెక్టుకు కేటాయిం పులు జరపలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏం పాపం చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.బడ్జెట్లో తెలంగాణా ఊసే లేదు అసలు మొత్తం బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో ప్రధానమంత్రి కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పించిన, అడిగిన వాటిని కూడా పట్టించుకోకపోవడం వారి అసమర్ధ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణలో 8 స్థానాలను బీజేపీ జాతీయ పార్టీని గెలిపిస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు గుండు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు. ఇది ఎంతో దూరంలో లేదు రాబోయే రోజుల్లో ఇది సాధ్యమవుతుందని ధ్వజమెత్తారు. తెలంగాణకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరిపినందుకు బాధ్యత వహిస్తూ తెలంగాణ బిజెపి ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నీటిని నల్లగొండ జిల్లాకు విడుదల చేయాలి

## సాగర్ నీటిని వృధా చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు : సీపీఐ నేత బంటు



**మిర్యాలగూడ, జూలై 24(నినాదం న్యూస్) :** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ మీద ఉన్న తూములని మొత్తాన్ని మూసేసి ఖమ్మం జిల్లాకి తాగు నీరు సాకుతో ఎడమ కాల్వ నీటిని తరలిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం కాల్వను సందర్శించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో రైతుల పొలాలు ఎండుతున్న చూసుకుంటూ సుమారు 15 రోజుల నుండి నీటిని తరలిస్తున్నారన్నారు. ఇప్పుడు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మొత్తం చెరువులో ఎండిపోయి నెర్రెలు పెట్టి ఉన్నాయన్నారు. చెరువులో నెర్రెలు బారడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి తాగు, సాగు నీరు లేక ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యాద్గారిపల్లి పందిర్లపల్లి చెరువుకు ఫీడర్ చానల్ లేక వర్షాధార నీటితోనే చెరువు నింపుతూ నిండుతుంది తప్ప అప్ప సాగర్ ఎడమ కాల్వ నుండి ఫీడర్ ఛానల్ లేక తిరువూరు నుండి పరిస్థితి లేదని వారన్నారు. వెంటనే అధికారులు స్పందించి లింకు చెరువుల ద్వారా ఫీడల్ చానల్ ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపధికన చెరువులు నింపాలని వారన్నారు. ఇప్పుడు గత వారం రోజుల నుండి హాలియా దగ్గర నుంచి మొదలుకొని కోదాడ వరకు మొత్తం సీలు చేసి ఖమ్మానికి తుమ్మల నాగేశ్వరరావు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీపై వత్తిడి తెచ్చి నీటిని కిందికి తరలిస్తున్నారు తూములు తెర తీయకుండా పోలీసుల బందోబస్తు మధ్య నీటిని తరలించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. శ్రీశైలానికి వరద నీరు వస్తుందని నాగార్జునసాగర్ కూడా నీరు వచ్చే అవకాశం ఉందని సాగునీరు విడుదల తేదీ ప్రకటించాలని వారన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు వల్లంపట్ల వెంకన్న పాల్గొన్నారు.


**APGVB — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
చిట్యాల బ్రాంచి (6258), నల్గొండ జిల్లా.

**వాహనము బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! దిగువ తెలిపిన ఋణగ్రహీత, **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చిట్యాల బ్రాంచి** నందు **వాహనము** ఋణమును తీసుకొని వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపర్చుకున్న "**వాహనము**" బహిరంగ వేలం ద్వారా "**ఎక్కడ ఎలా ఉన్నది - అక్కడ అలా ఉన్నది ఉన్నట్లుగా**" విక్రయించుటకు నిర్ణయించబడినది.
**వేలం తేది: 01-08-2024, సమయం: ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 12 గం॥ వరకు**
**వేలం స్థలం : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చిట్యాల బ్రాంచి, నల్గొండ జిల్లా నందు**

| పేరు మరియు చిరునామా, అకౌంట్ నెం. | పేరు/ రిజి.నెం. | రిజర్వుధర |
|---|---|---|
| **యమ్‌డి.ఫసీయుద్దీన్,** తండ్రి: హబీబుద్దీన్, ముత్యాలమ్మగూడెం, చిట్యాల-508114. **ఖాతా నెం.73155417323** | Mahindra Supro Mini Truck, 2019 Model Vehicle No. TSO5UD3077 Engine No.VAK6D23756 Chasis No. MA1FN2VARK6C61888 | రూ. 93,500/- |

ఆసక్తి గలవారు పరిశీలించుకొనుటకు బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించవచ్చును. వేలంలో పాల్గొనువారు వేలంరోజు KYC డాక్యుమెంట్లతో వాహనము ఖరీదు కొరకు రిజర్వుధరలో 10% EMD ధరావత్తుగా చెల్లించవలెను. EMD మొత్తమును The Manager, APGVB పేరున DD తీసుకొని రాగలరు. వేలంలో అధిక ధరపాడిన వారు వేలం ధరలో 25% వెంటనే చెల్లించవలెను. మిగతా డబ్బు వారంలోగా చెల్లించవలయును. లేనిచో జమచేసిన 25% సొమ్ము జప్తు చేసుకొనబడును. వేలంలో వాహనం కొనుగోలుదారు / బిడ్డర్లు వాహనం తమ పేరున మార్చుకొనుటకు ఇప్పటివరకు కట్టవలసిన ట్యాక్స్‌లు, ఫిట్‌నెస్ ఛార్జీలు మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు / ఖర్చులు తమ స్వంత ఖర్చులపై చేసుకొనవలెను. వేలం రద్దు/వాయిదా చేయుటకు బ్యాంకు మేనేజర్‌కు పూర్తి అధికారం కలదు.

**వాహనమును ముందుగా చూడదలచిన వారు / ఇతర వివరాలకు సంప్రదించండి : 9848240461, 9490157276**
సం/- బ్రాంచి మేనేజర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్



**IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్**
CIN: L65190MH2004GOI148838
రిటైల్ రికవరీ, 3వ అంతస్తు, జోనల్ ఆఫీస్, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001, ఫోన్: 040-67694211/4219

**స్వాధీనతా ప్రకటన** అనుబంధం-IV (రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు తేది **22-01-2024** తో జారీచేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం ఋణగ్రహీత **శ్రీమతి సంతోష బొల్లం (ఋణగ్రహీత) & శ్రీ కొమ్మబోయిన మల్లేష్ (హామీదారు)** వారిని నోటీసులో తెలియజేయబడిన బకాయి మొత్తం రూ॥ **9,92,463.77 (అక్షరములా తొమ్మిది లక్షల తొంబై రెండు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు ఋణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్థిని ఈ క్రింది సంతకందారు **తేది. 19-07-2024**న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేదీ 12-06-2024 నాటికి రూ॥ 10,48,585/- (అక్షరములా పది లక్షల నలభై ఎనిమది వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** +దానిపై వర్తించు వడ్డీ అనుషంగీక ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాల క్రింద వర్తించును. సెక్యూర్డు ఆస్థులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవలసినదిగా ఋణగ్రహీతను కోరడమైనది.

**ఆస్థి వివరములు : (మార్టిగేజ్ చేయబడిన ఆస్థులు రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 5197/2021, తేది. 16-02-2021 ప్రకారం, రెక్టిఫికేషన్ డీడ్ నెం. 6530/2021 మరియు టైటిల్ డీడ్ డిపాజిట్ మెమోరండమ్ దస్తావేజు నెం. 4879/2022, తేది. 19-03-2022)**
తెలంగాణ, నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం, కొండపాకగూడెం, H/o చెరువుగట్టు రెవెన్యూ గ్రామం వద్ద సర్వే నెం. 593/ఆ2 లో 307.00 చ॥గ॥లు లేదా 256.68 చ॥మీ॥ల రెసిడెన్షియల్ ఇల్లుకు హద్దులు : ఉత్తరం : 24'-0" వెడల్పు రోడ్, దక్షిణం : ఎం.డి. కరీమ్ యొక్క ప్లాట్, తూర్పు : 15'-0" వెడల్పు రోడ్, పడమర : సత్యయ్య గారి ఇల్లు. దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు మరియు భూమికి అనుసంధానించబడిన అన్ని వస్తువులు లేదా భూమికి అనుసంధానించబడిన దేనికైనా శాశ్వతంగా ఉంటాయి.

**తేది. 19-07-2024** అధీకృత అధికారి
**స్థలం : నల్గొండ** ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్



**SMFG Grihashakti — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)లోని నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "అక్కడ ఏదైతే ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అది" "అక్కడ ఏమున్నదో అది మొత్తం" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు, రుణ ఖాతా | స్థిరాస్తుల వివరణ | రిజర్వు ధర / ధరావత్తు | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలుకు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం. 607407510553421 & 607439510964169 1) గుగ్గిళ్ళ ధర్మేందర్ (దరఖాస్తుదారు), తండ్రి/భర్త: విశ్వనాథం గుగ్గిళ్ళ 2) గుగ్గిళ్ళ సంధ్య (సహ-దరఖాస్తుదారు) 3) మెస్సర్స్ తేజశ్రీ జ్యువెలరీ అండ్ వర్క్స్ | మొత్తం విస్తీర్ణము 154.63 చ॥గ॥లు లేదా 129.88 చ॥మీ॥ల విస్తీర్ణములో 736 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్‌తో నిర్మించబడిన మున్సిపల్ ఇంటి నెం. 2-2-80 కలిగిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సిద్ధంశెట్టి మోహన్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, ఉత్తరం: దొంతుల విశ్వనాథంకు చెందిన ఇం.నెం. 2-2-48 మరియు రాపర్తి రాజుకు చెందిన ఇం.నెం. 2-2-6, దక్షిణం: సిద్ధంశెట్టి పద్మకు చెందిన ఇం.నెం. 2-2-79. | రూ. 36,00,000/- / రూ. 3,60,000/- | 12.08.2024న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ వరకు | 09.08.2024 |
| 2. | రుణ ఖాతా నెం. 605607510323220 1. కందకట్ల సంగీత (దరఖాస్తుదారు) 2. కందకట్ల ప్రభాకర్ (సహ-దరఖాస్తుదారు) 3. మారుతీ ఆటో ఏజెన్సీస్ (సహ-దరఖాస్తుదారు) | వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయము నందు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్‌ఓ) వారి అధికార పరిధిలో మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, కొత్తవాడ వద్ద 55 చ॥గ॥ల విస్తీర్ణమునకు సమానమైన 45.98 చ॥మీ॥లలో 480 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 570 చ॥అ॥ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన జిడబ్ల్యుఎంసి ఇంటి నెం. 11-25-1199/2 (7 సం॥రాలు వయస్సు కలిగినది) గల ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె. శ్రీనివాస్, కె. మల్లికార్జున్ మరియు ప్రభాకర్‌ల గృహములు, పడమర: కె. ప్రభాకర్‌కు చెందిన ఇం.నెం. 11-25-1199/1, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: ఇం.నెం. 11-25-1200. | 20,90,000/- / 2,09,000/- | 12.08.2024న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ వరకు | 09.08.2024 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్/లింక్ (https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-auction.pdf) కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, అతని మొబైల్ నెం. 9176914699, ఇ-మెయిల్: Girish.kumar2@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దే, అతని మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.comకు సంప్రదించవచ్చును.
సం/-
ప్రదేశం: కరీంనగర్, వరంగల్/తెలంగాణ — అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది: 20.07.2024 — (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)



**SMFG Grihashakti — ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ ఆఫీస్: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051.
రిజిస్టర్డ్ ఆఫీస్: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నం. 307, న్యూ నం. 165, పూనమల్లె హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద.
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకమీదయ (ఎస్ఎంహెచ్ఎఫ్‌సి గా రిఫర్ జేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదవబడు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీస్‌ను తిరస్కరించినట్లుగా సహేతుకంగా నమ్మినారు. అందువలన సర్వీసు నోటీసు రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ప్రభావితం అయినవి. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి:

| క్ర. సం. | రుణ ఖాతా సం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు ఆస్తి హోల్డర్ల పేర్లు సంధర్భానుసారంగా | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | LAN : 606107210157314 1. బి.వెంకటేశ్వర్లు తండ్రి చిరంజీవయ్య, 2. చింతలపూడి కోటేశ్వరి తండ్రి రామయ్య, 3. నేచర్ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా: ప్లాట్ నెం. 29, వీధి నెం. 11, పార్క్ హౌస్ హెచ్ఎంటి నగర్, నాచారం, గుండమల్, హైదరాబాద్, తెలంగాణ- 500007. | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపాలిటీ క్రింద మేడిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 116 భాగములోని ప్లాట్ నెం. 22, 23, 44 & 45లలో నిర్మించబడి ఉండి 800 చ.గ.లు లేదా 668.8 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 33.03 చ.గ.లు లేదా 27.61 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 100 చ.అ.ల కార్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో కలుపుకొని 920 చ.అ.ల ప్లింత్ ఏరియాతో భవిత గ్రాండ్యుయర్‌లోని 2వ అంతస్తులో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం. 205 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 24 & 43, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు. | తేది: 10.07.2024 తేది: 09.07.2024 నాటికి రూ. 15,30,302/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై వేల మూడు వందల రెండు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.07.2024 |
| 2 | LAN : 606107210157416 1. బొమ్మరపు సురేష్ తండ్రి యాదగిరి బొమ్మరపు, 2. బి.మాధవీ తండ్రి కృష్ణ, 3. శ్రీ జగధాంబ ఎంటర్‌ప్రైజెస్, చిరునామా: ప్లాట్ నెం. 28 & 29, లక్ష్మీ బార్ & రెస్టారెంట్ సమీపాన, శివ సాయి నగర్, పీర్జాదిగూడ, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ- 500039. | ఎస్ఆర్ఓ నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా, భూదన్ పోచంపల్లి మండలం, దేశ్‌ముఖ్ గ్రామం వద్ద ఉన్న మొత్తం 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణములో ఒక హోల్, రెండు పడక గదులు, కిచెన్ (ఆర్‌సిసి రూఫ్‌తో 1000 చ.అ.లు) కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఒక హోల్, రెండు పడక గదులు, కిచెన్ (ఆర్‌సిసి రూఫ్‌తో 1000 చ.అ.లు) కలిగిన 1వ అంతస్తు మొత్తం రెండు అంతస్తులు కలిగిన ఎస్.నెం. 109 & 108/పిలోని ప్లాట్ నెం.336లో నిర్మించబడిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 343, ఉత్తరం: ప్లాట్ నెం.337/హెచ్, దక్షిణం: ప్లాట్ నెం.335. | తేది: 10.07.2024 తేది: 09.07.2024 నాటికి రూ.30,81,712/- (రూపాయలు ముప్పై లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల పన్నెండు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.07.2024 |
| 3 | LAN : 606139211287885 1. మహమ్మద్ సలీం తండ్రి అబ్దుల్ సమద్ మహమ్మద్, 2. సర్వర జహోమ భర్త & తండ్రి ఫజియు రహేమన్, 3. ఎ ఎస్ ఎంటర్‌ప్రైజెస్, చిరునామా: ఇం.నెం. 14-1-129 /28/1809, 2వ అంతస్తు, లిబ్రా హోటల్ సమీపాన, అల్లాపూర్ గ్రామం, బోరబండ, హైదరాబాద్, తెలంగాణ- 500018. | టిఎస్, హైదరాబాద్, విజయ్‌నగర్ కాలనీ వద్ద ఉన్న మున్సిపల్ నెం. 10-3-679 (235/3ఆర్‌టి) గల ఆవరణములలోని 291.4 చ.గ.లలో 30 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు 30 చ.అ.ల విస్తీర్ణము గల ఒక స్కూటర్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో కలుపుకొని 1106 చ.అ.ల విస్తీర్ణము గల కట్టుబడి ప్రదేశముతో "రిజ్వాన్ మంజిల్"లోని 2వ అంతస్తులో మున్సిపల్ నెం. 10-3-679/302 (పిటిఐ నెం.1071019901) గల ఫ్లాట్ నెం.302 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు- స్టెయిర్‌కేస్, కారిడార్ & లిఫ్ట్, పడమర: ఇంటి నెం. 250/3ఆర్‌టి- ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఇంటి నెం. 234/3ఆర్‌టి- ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఇంటి నెం. 236/ఆర్‌టి- ఖాళీ ప్రదేశం. | తేది: 10.07.2024 తేది: 09.07.2024 నాటికి రూ. 50,03,769/- (రూపాయలు యాభై లక్షల మూడు వేల ఏడు వందల అరవై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.07.2024 |
| 4 | LAN : 605639210944744 & 605639510986948 1. పోదేటి సుగుణ భర్త పోదేటి బాబు, 2. సుగుణ కిరాణం & జనరల్ స్టోర్, చిరునామా: ఇం.నెం. 2-192/4, ప్రభుత్వ స్కూల్ దగ్గర, పల్లారుగూడ, సంగెం మండలం, వరంగల్ రూరల్, తెలంగాణ- 506330. | వరంగల్ రూరల్ జిల్లా, సంగెం మండలం, పల్లారుగూడ గ్రామం వద్ద ఉన్న 935 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 796.66 చ.గ.లు లేదా 666.08 చ.మీ.ల విస్తీర్ణము గల ఎస్.నెం. 485, ఇం.నెం. 2-192/2 (పాతది), 2-192/4 (కొత్తది) గల ఖాళీ ప్రదేశముతో గృహం. సరిహద్దులు: తూర్పు: చెన్నారావు పేట్ గ్రామం, రోడ్డు, పడమర: చింతలపల్లి గ్రామం, రోడ్డు, ఉత్తరం: పి.సుధర్శన్ యొక్క ఇల్లు, దక్షిణం: మొహినుద్దీన్ యొక్క ఇల్లు. | తేది: 10.07.2024 తేది: 09.07.2024 నాటికి రూ. 22,06,731/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఆరు వేల ఏడు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.07.2024 |
| 5 | LAN : 606107210572746 1. షాహు సంతోష్ తండ్రి గుండప్ప సాహు, 2. బంజా మమత తండ్రి బసవప్ప, 3. షాహు సంతోష్ తండ్రి గుండప్ప సాహు, చిరునామా: ఇం.నెం. 4-228, ఎంబి గ్రామ్మర్ స్కూల్ సమీపాన, సురారం, హైదరాబాద్, తెలంగాణ- 500055. | తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద కుత్బుల్లాపూర్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న బ్లాక్ నెం.4ను కవర్ చేస్తూ ఎస్.నెం. 328లోని 150 చ.గ.లు లేదా 125.40 చ.మీ.లతో పాటు మొత్తం 100 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.58/భాగములోని ఆర్‌సిసి యొక్క 1వ అంతస్తులో 1050 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1050 చ.అ.లు కవర్ చేస్తూ 2100 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో పిటిఐఎన్: 1150501825, మున్సిపల్ ఇం.నెం. 06-043 గల ఆవరణ యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 58/భాగము, పడమర: ప్లాట్ నెం.58/బి, ఉత్తరం: ప్లాట్ నెం.59, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు. | తేది: 10.07.2024 తేది: 09.07.2024 నాటికి రూ. 46,87,454/- (రూపాయలు నలభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల యాభై నాలుగు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 06.07.2024 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) ఎస్ఎంహెచ్ఎఫ్‌సి వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో ఎస్ఎంహెచ్ఎఫ్‌సి సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. ఎస్ఎంహెచ్ఎఫ్‌సి అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు స్వాధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ ఎస్ఎంహెచ్ఎఫ్‌సి వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు ఎస్ఎంహెచ్ఎఫ్‌సి హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద ఎస్ఎంహెచ్ఎఫ్‌సి లభించు అన్ని ఇతర రెమిడీలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఎస్ఎంహెచ్ఎఫ్‌సి వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.
ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, నల్లగొండ, హైదరాబాద్ వరంగల్/తెలంగాణ
తేది: 10.07.2024
సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## సంపాదకీయం

### తెలంగాణ బిజెపి నేతలు

# ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్ష సాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధి కిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏవీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా` అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు`రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మ గౌరవం చాటాలి.

## సింగరేణిని ప్రవేటీకరించం: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ:
సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషణ్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడిరచారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.



# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### కేంద్రం ఏమిచ్చింది....గాడిద గుడ్డు !
### నగరంలో కాంగ్రెస్ ఫ్లెక్సీల వార్

హైదరాబాద్:
కేంద్ర బడ్జెట్`2024లో తెలంగాణ రాష్ట్రాని అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చింది..? గాడిద గుడ్డు' అంటూ వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8ఎంపీ సీట్లు గెలిచిందని.. అయితే 8సీట్లు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో దక్కింది మాత్రం గాడిద గుడ్డు అంటూ బ్యానర్లపై పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై బీజేపీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సహా రాష్ట్ర ప్రతిపక్షాలు సైతం మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తెలంగాణ అంటే మీకెందుకంత ద్వేషం అని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణపై వివక్ష చూపించారని, మాపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తున్నట్లు కనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చినప్పుడు స్వయంగా వెళ్లి స్వాగతం పలికి మరి పెద్దన్న పాత్ర పోషించమని అడిగానని గుర్తు చేశారు. రాష్టాన్ని చిన్నచూపు చూడడం సరికాదని మండిపడ్డారు. తాను మూడుసార్లు స్వయంగా ఢల్లీకి వెళ్లి నిధులు ఇవ్వాలని మోడీని అడిగినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తమ నేతలు సైతం 18సార్లు కేంద్ర పెద్దలను కలిశారని అయినా చివరికి అన్యాయమే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో తెలంగాణ పదాన్నే నిషేధించారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. తెలంగాణపై ఎందుకంత చులకన భావం అంటూ మండిపడుతున్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో భాజపాకు ఆదరణ పెరిగిందని అలాంటప్పుడు నిధులు కేటాయించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌తో సమానంగా 8ఎంపీ సీట్లు ఇచ్చినా మీకు సరిపోలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విభజన హామీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారని, అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేటాయించారని చెప్పారు. మరి తెలంగాణ మీకు గుర్తు రాలేదా అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదేపదే తెలంగాణకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు గుర్తున్నారు కదా, మరి బడ్జెట్ కేటాయింపులు చేసేటప్పుడు ఆ ప్రజలు మీకు గుర్తు రాలేదా? అంటూ మోడీని ప్రశ్నిస్తున్నారు. మీరు చేసిన పనిని తెలంగాణ సమాజం గమనిస్తోందని కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు.




## పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

### సమస్యలపై చర్చించేలా అవకాశం
### మంత్రి సీతక్క

హైదరాబాద్:
పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసేవారని, తెలంగాణ ఏర్పడిరదే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నపుడు బీఆర్ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్‌లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ పోడియంలోకి వెళ్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు.

## మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ

### లోతైన విచారణ తర్వాత ఇడికి సిఫార్స్
### మద్య నిషేధం పేరుతో రాష్ట్రాన్ని దోచేశారు
### సొంత బ్రాండ్లతో వైకాపా నేతల దోపిడీ
### అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై శ్వేతపత్రం విడుదల
### నేరస్థుల పాలనతో పాలన భ్రష్టు పట్టిందన్న సిఎం చంద్రబాబు

అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లోతైన విచారణ తర్వాత అవసరమైతే ఈ అంశాన్ని ఈడీకీ సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖపై బుధవారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయమవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగురాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగి పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేం దుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీఅడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పు చేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి'అని చంద్రబాబు సూచించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్‌శాఖలో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున బుధవారం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఎక్సైజ్‌శాఖపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్లలో చూశామని అన్నారు. కొంతమంది అవసరాలకు తప్పుచేస్తారు. కొంతమంది అత్యాశతో చేస్తారు. కొంతమంది డబ్బుల ఉన్మాదంతో తప్పు చేస్తారని, దీనివల్లే వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలని అన్నారు. పరిపాలన ప్రజల కోసం చేయాలని , సంక్షేమం, అభివృద్ధి బేరీజు వేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో మద్యం నిషేధిస్తామని హామీ ఇస్తునే విక్రయాలను విపరీతంగా పెంచారని ఆరోపించారు. క్వాలిటీ లేని మద్యం విక్రయించి కోట్లు దండుకున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. 64 శాతం నేరాల శాతం పెరిగిందన్నారు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారని , లోకల్ బ్రాండ్ల కంపెనీలు విపరీతంగా పెంచారని ఆరోపించారు.

## కెసిఆర్ పోరాటం రామాయణమంత

### తెలంగాణ శాసించే స్థాయిలోనే ఉండాలి
### యాచిస్తే కేంద్రం పట్టించుకోదు
### అనేక సందర్భాల్లో కేంద్రంతో పోరాడాం
### బడ్జెట్ వివక్షపై జరిగిన చర్చలె కెటిఆర్

హైదరాబాద్:
కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకుంటే భారతమంత అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశ అత్యున్నత సభ పార్లమెంట్. ఏపీ పునర్విభజన చట్టం ఏదైతో ఉన్నదో అందులో రెండురాష్ట్రాలకు హామీ ఇచ్చారు. అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు హామీలు ఇచ్చారు. 35పైగా హామీలు ఇచ్చారు. ఒక రాష్ట్రానికి చేయూతనిచ్చి.. మరో రాష్ట్రానికి మొండిచేయిచూపడం అన్యాయం. పక్కవారు బాగుపడితే సంతోషపడుతాం. ఆంధ్ర రాష్ట్రానికి డబ్బులు ఇచ్చారు సంతోషం. మనకు ఇవ్వలేదనే తెలంగాణలోని ప్రతిబిడ్డలో ఉన్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంత చిన్నచూపా అనే బాధ తప్పకుండా ఉన్నది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా.. ఎవరు ఇబ్బంది పెట్టినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారి మెడలు వంచే బాధ్యత.. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీగా.. తెలంగాణ గడ్డపై పుట్టిన పార్టీగా బీఆర్‌ఎస్‌దేననే మాట గుర్తు చేస్తున్నాను. కేసీఆర్ పోరాట పటిమ.. చేసిన కార్యక్రమాలు చెప్పాల్సి వస్తే.. పదేళ్లు కేంద్రంపై చేసిన ప్రయత్నాలు చెప్పాల్సి వస్తే రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకంటే భారతమంతా అంత కథ ఉన్నది. తప్పకుండా తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉన్నదని భావిస్తున్నాం' అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డదో లేదో.. సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయకముందే తెలంగాణలోని ఏడుమండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఆనాడు పోలవరం ముంపులో ఆంధ్రాలో కలిపితే మొట్టమొదటిగా స్పందించింది.. రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చింది.. ఆ నాటి మా పార్టీయే. ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా కొట్లాడిరది మేమే. 2014, సెప్టెంబర్ 7న కేసీఆర్ ప్రధానిని కలిసి తెలంగాణ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వండి.. హోదా ఇవ్వండని కోరారు. ఒకసారి కాదు 1.15లక్షల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాలని సీఎంగా కేసీఆర్ ఆ నాడు 2016 ఫిబ్రవరి 12లో కోరారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కలిశాం. ఒక్కసారి కాదు.. ఎక్కని కొండ లేదు.. మొక్కని బండలేదు అన్నట్లు ప్రతి ప్రాజెక్టు విషయంలో కేంద్రం వద్దకు పలుసార్లు పోయాం. కొన్ని సాధించాం.. కొన్ని సాధించలేకపోయాం. రకరకాల ప్రయత్నాలు చేశాం. వివక్షపూరిత వ్యవహారం చేసినప్పుడు సీఏఏ, ఎన్‌పీఏ, ఎన్ఆర్‌సీలాంటి విషయాల్లో తెలంగాణ శాసనభలో తీర్మానాలు ప్రవేశపెట్టి పాస్ చేసి కేంద్రానికి నిరసన తెలిపాం. విద్యుత్ చట్టం తెచ్చి మోటార్లకు మీటర్లు పెట్టాల్సిందేనని మెడపై కత్తిపెడితే దాన్ని వ్యతిరేకిస్తూ సభలో తీర్మానం చేశాం. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ విషయంలో నిరసన తెలిపాం. ఈ సందర్భంగా ప్రసంగానికి భట్టి విక్రమార్క అడ్డు తగిలారు. దీనికి స్పందిస్తూ వివక్ష ఇవాల్సింది కాదు పదేళ్లది' అన్నారు. పెండిరగ్ సమస్యలను పరిష్కరించాలన్నా లెక్కలేదు. ఓబీసీ గణన కావాలని స్టేట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆఖరికి కేంద్రం రైతుచట్టాలు రైతులకు వ్యతిరేకంగా చేస్తే పార్లమెంట్‌లో నిరసన తెలిపాం. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే మీకెందుకు ఇబ్బంది ? ఏం చెప్పాలో పంపండి. మాట్లాడుతాం. ఏం మాట్లాడాలో మీరే చెబుతారా? ఇది టూమచ్. నేను సీనియర్ సభ్యుడిని. ఐదుసార్లు గెలిచివచ్చాను. ఏం మాట్లాడాలో తెలుసు. హౌస్‌లో ఎలా ఉండాలో తెలుసు. ఈ రకంగా డిక్టేట్ చేయడం సరికాదు. మా పార్టీ పరంగా గతపదేళ్లు ప్రభుత్వంలో కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటే మొత్తం కేబినెట్ సీఎంతో సహా.. నూకలు తినండి అంటే ఢల్లీలో ధర్నా చేసి వచ్చిన వాళ్లం. మాకు ఏం కొత్తకాదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది టీఆర్ఎస్ ఎంపీలు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలో ఇక్కడ మాత్రమే కాకుండా ఢల్లీలో నిరసన తెలిపింది మా ఎంపీలే'నన్నారు. కంటోన్మెంట్ విషయంలో కేంద్రం ఇబ్బందిపెడుతుంటే వాటిని లేవనెత్తింది మేమే. కోటి ఆశలతో ఏర్పడిన ఈ రాష్ట్రంలో కేంద్ర బడ్జెట్‌లో నిన్న అన్యాయం జరిగింది. రేవంత్‌రెడ్డి చిన్న వయసులోనే సీఎం అయ్యారు. కష్టపడి వచ్చారు. సంతోషం. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు. ఉత్సాహంగా చాలా ఉత్సాహంగా ప్రధానిని, కేంద్రమంత్రులను కలిశారు. కలిసి ఎన్నో విజ్ఞాపనలు చేశారు. మేం ఇచ్చినట్లే మీరు రేవంత్‌రెడ్డి వినపత్రాలు ఇచ్చారు. కానీ, న్యాయం మీకు జరుగలేదు. మేం మొదటి చెప్పేది అదే. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ చెప్పేవారు. యాచిస్తే రాదు తెలంగాణ.. శాసిస్తే తెలంగాణ వస్తది చెప్పేవారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలి. ఆనాడు సహకారం అందించినా,.. సమరం సాగించినా తెలంగాణ ప్రయోజనాలకే. ఏ రకమైన లాలూచి.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజీ పడలేదు. ఏడుమండలాలు గుంజుకున్నప్పుడు నిరసించింది మేమే.. నిరసన తెలిపింది మేమే. పదేళ్లలో ఐదేళ్లు కేంద్రంలో ఎంపీగా ఉన్నారు. ఒక్కరోజు గొంతు విప్పారా? తెలంగాణ రాష్ట్రం రావాల్సిన హక్కుల గురించి పార్లమెంట్‌లో ప్రసంగించారా? అంటూ నిలదీశారు. కేటీఆర్ ప్రసంగానికి స్పీకర్ మాట్లాడుతూ.. తీర్మానంపై మాట్లాడాలని సూచించగా.. తీర్మానం ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. నోటిమాటలతో తీర్మానాలు కావాన్నారు. చర్చపై మాట్లాడుతున్నాం. మీరు రాసిస్తే అదే చదువుతా. చర్చలో పాల్గొని మాట్లాడున్నాం. హైకోర్టు విభజన కూడా పోరాటాలతోనే సాధించాం. కృష్ణా జలాల విషయంలో ట్రిబ్యునల్ తేల్చాలని.. రెఫర్ చేయాలంటే పదేళ్ల వెంటపడితే.. చివరకు కేసీఆర్ గట్టిగా నిలదీస్తే మొన్న ట్రిబ్యునల్‌కు రెఫర్ చేశారు. మేం సాధించిన అతిపెద్ద విజయం. అందుకే శాసించి సాధించుకోవాలి తప్పా.. యాచిస్తే కేంద్రం లొంగదు' అన్నారు.





## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి.

**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా అసెంబ్లీలోని కేటీఆర్ చాంబర్ లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్. కల్వకుంట్ల సంజయ్, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుడు కొండా వెంకట రంగారెడ్డి

- చేవెళ్లలో ఘనంగా వర్ధంతి - నివాళులర్పించిన బిజెపి శ్రేణులు



**చేవెళ్ల జులై 24( నినాదంన్యూస్):-**

స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ రాష్ట్రం కోసం రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడు కొండా వెంకట రంగారెడ్డి అని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి అనంతరెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి ఆధ్వర్యంలో షాబాద్ చౌరస్తాలో కొండా వెంకట రంగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్ మరియు చేవెళ్ల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి మాట్లాడుతూ కొండా వెంకట రంగా రెడ్డి (12 డిసెంబర్ 1890 నాడు జన్మించి, 24 జూలై 1970 నాడు మరణించాడన్నారు. ఒక భారతీయ రాజనీతిజ్ఞుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకుడు. 1959 నుండి 1962 వరకు ఆంధ్ర ప్రదేశ్ మొదటి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. జాగీర్దార్లకు వ్యతిరేకంగా తెలంగాణ తిరుగుబాటును పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ఇతని పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది అని తెలిపారు. బిజెపి నాయకులు అత్తెలి శ్రీనివాస్, అశోక్, కుమార్ గౌడ్, వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,పత్తి సత్యనారాయణ, కృష్ణ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మధుకర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, భాస్కర్,అభిలాష్ బాబు, రిషికేష్, జై సింహ రెడ్డి, నవీన్ దామోదర్ చారి, మహేందర్ , నాగేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు దారుణం : పిడిఎస్‌యు

**చేవెళ్ల జులై 24( నినాదం న్యూస్):**



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ముందస్తుగా పిడిఎస్‌యు, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం దారుణం అని పిడిఎస్యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చేవెళ్ల డివిజన్లో పిడిఎస్‌యు ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేశారురు. ముందస్తు అరెస్టుల పట్ల తీవ్రంగా ఖండించారు. సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపైన ప్రశ్నించకుండా ముందస్తు అరెస్టు చేయడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30%నిధులు కేటాయించాలనీ, అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలనీ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని , పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని, సంక్షేమ యూనివర్సిటీ హాస్టల్స్ లో మెస్ చార్జీలు పెంచలని ఎస్సీ, ఎస్టీ,బీసీ,స్టడీ, సర్కిల్స్ కి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఇండ్లలో పనిచేసే కార్మికులుగా గుర్తించి హెల్త్ కార్డు, లేబర్ కార్డు లను మాజూరు చెయ్యాలి

**కుటుంబ న్యాయ సలహా సేవా కేంద్రం,**
**వీరనారి ఐలమ్మ చారిటబుల్ ట్రస్ట్ మల్కాజిగిరి కన్వీనర్ పి. మీనా కుమారి**

**మల్కాజిగిరి, జులై 24(నినాదం న్యూస్)**

ఏకలవ్య నగర్ లో ఇంటి పని చేస్తున్న మహిళలు ఇంటి పని వారల కార్మిక సంఘం (డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్) అనుబంధ యూనియన్ లో 90 మంది మహిళలు సీఐటీయూ లో చేరారు. ఇంటి పని మహిళలకు యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగింది. బుధవారం ఇళ్లలో పనిచేసే మహిళ కార్మికులతో మల్కాజిగిరి చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి, అనంతరం జనరల్ బాడీ సమావేశం మల్కాజిగిరి సిఐటియు ఆఫీసు నందు నిర్వహించడం జరిగిందని సిఐటియు మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కుటుంబ న్యాయ సలహా సేవా కేంద్రం, వీరనారి ఐలమ్మ చారిటబుల్ ట్రస్ట్ మల్కాజిగిరి కన్వీనర్ పి.మీనా కుమారి పాల్గొని మాట్లాడుతూ ఇళ్లల్లో పని చేసే మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులుగా గుర్తించి హెల్త్ కార్డులు, లేబర్ కార్డులు మంజూరు మంజూరు చేయాలన్నారు. మహిళలపై పని ప్రదేశంలో వేధింపులు అరికట్టాలని, మహిళలకు రక్షణ చర్యలు చేపట్టాలని పనిచేసే మహిళలందరికీ సంక్షేమ పథకాలు అమలు జరిపి కార్మిక శాఖ నుంచి లేబర్ కార్డులు జారీ చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌతమ్ నగర్ డివిజన్ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షురాలుగా మీనా కుమారి, అధ్యక్షురాలుగా కుతాడి రేఖ, ఉపాధ్యక్షురాలు గా వై. బాలమణి, సదాలక్ష్మి, బి. కవిత, ప్రధాన కార్యదర్శిగా మంగరాయి శిరీష, సహాయ కార్యదర్శిలుగా ఎస్.పద్మ, ఎస్.రజిత, సంయుక్త కార్యదర్శిగా టీ.స్పందన, అనురాధ, ఎస్ శాంత, సనా బేగం, కమిటీ సభ్యులుగా కే. శాలిని,శారద, వై. బాలమణి, గోవిందమ్మ, భాగ్య, చంద్రకళ, సరిత, ఝాన్సీ, కవిత, లక్ష్మి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




అంగవైకల్య రహిత సమాజాన్ని నిర్మూలనలో

# భాగస్వాములు కావాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ
- బొంరాస్ పేట్ ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు వెల్లడి
- అంగన్వాడీలు, ఆశవర్కర్ లు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- కలెక్టర్ ప్రతీక్ జైన్

**కోడంగల్ జులై 24 నినాదం న్యూస్**



అంగవైకల్యం రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం బొంరాస్ పేట్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వే పై ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి, ఎంఎల్ హెచ్ పీ, సూపర్ వైజర్ లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి వచ్చిన సిబ్బందిని ఉద్దేశించి ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యదర్శి మాట్లాడుతూ.. గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్ర స్థాయిలో ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించినట్లయితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అంగవైకల్యంతో పాటు శారీరక , మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుందని ఆమె అన్నారు. చిన్నపిల్లల్లో వైకల్యాలను గుర్తించే సిబ్బంది బాగా పని చేసినట్లయితే ఎంతోమంది పిల్లలకు మేలు చేసిన వారమవుతమని అన్నారు. బొంరాస్ పేట్ ను రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందున ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని పనిచేసి ఆదర్శంగా మిగిలిపోవాలని ఆమె సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో ఇబ్బంది పడే పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.పేదరికంతో ఉండే కుటుంబాలకు ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ధి పొందుతారని ఆయన అన్నారు. చిన్న వయసులో వ్యాధిని గుర్తించినట్లయితే శస్త్ర చికిత్సల ద్వారా వైకల్య సమస్యలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. ఆశ, అంగన్వాడి వర్కర్లు సర్వే నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యుత్తు, ఫర్నిచర్‌కి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. బొంరాస్ పేట్, తుంకిమెట్ల, నాందాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మర మ్మతు పనులు, టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీరు వంటి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను పరిశీలించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎం హెచ్ ఓ పల్వాన్ కుమార్, డిఐఓ బుచ్చిబాబు, డాక్టర్ రవీందర్ యాదవ్, డాక్టర్ శివరాజ్, డాక్టర్ హేమంత్ లు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ప్రభుత్వ ఆసుపత్రి కల్వర్టు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 24 నినాదం:**



ప్రమాదపు అంచుల్లో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరికి కల్వర్టు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో యూదా పుణ్యక్షేత్రం గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లే దారిలో మోరి కల్వర్టు నిర్మించారు. చిన్నపిల్లలు బడికి వెళ్లాలన్నా పెద్దవారికి ఆరోగ్య పరిస్థితి బాగా లేక హాస్పటల్ వెళ్లాలంటే ఈ కల్వర్టు కచ్చితంగా దాటాల్సిందే. కల్వర్టు దాటాలంటే కల్వర్టు మధ్యలో పెద్ద రంధ్రం పడి నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం గమనార్హం. పూర్తి వివరాలలోకి వెళితే వికారాబాద్ ప్రభుత్వాసుపత్రి సెయింట్ జోడ్స్ సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నత అధికారుల కార్యాలయం వెళ్లాలంటే ఈ కల్వర్టు దాటాల్సిందే కానీ ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకొస్తుందో ఎవరికి తెలియదు. ప్రతిరోజు ఎల్కేజీ నుండి ఐదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరో ఒకరు కల్వర్టుపై ఏర్పడిన రంధ్రంలో ఎవరో ఒకరు పడి దెబ్బలు తగిలించుకోవాల్సిందే. ఎన్నో ఆటోలు ఎన్నో కార్లు ఎన్నో బైకులు ఈ రంధ్రంలో చిక్కుకొని కింద పడ్డ దాఖలాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇంత జరిగిన మన అధికారులకు మాత్రం ఏమి పట్టన్నట్టు వ్యవహరిస్తున్నారు. రోజు ఎంతోమంది జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు వస్తుంటారు వెళ్తుంటారుపైగా మార్చురీ కూడా ఇటువైపే ఉండటం విశేషం. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కాబట్టి రోజుకు ఒకటి రెండు శవాలు కచ్చితంగా మార్చరికి వస్తుంటాయి. బాధలో ఆసుపత్రికి వచ్చిన వారికి ఈ కల్వర్టు రంధ్రం చూస్తే ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని పోవాల్సిందే. కల్వర్టుపై రంధ్రం పడడంతో ప్రతిరోజు ఉదయం పాఠశాల పిల్లలు మూలమలుపు మల్లాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటుగా బిజెఆర్ చౌరస్తా నుండి బస్టాండ్‌కు వెళ్లే వాహనాలు ఆసుపత్రికి వచ్చే వాహనాలు కల్వర్టు దగ్గర ఆగడంతో ఎన్నో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రమాదపు అంచుల్లో ఉన్న కల్వర్టు రంధ్రాన్ని బాగు చేయించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి, యూదా పుణ్యక్షేత్రం మధ్య ఉన్న కల్వర్టు రంధ్రాన్ని బాగు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చే రోగుల బంధువులు అధికారులను వేడుకుంటున్నారు.

## చలో ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చెయ్యండి : ఏఐటీయూసీ

**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం న్యూస్)**

ఇందిరా పర్క్ వద్ద జూలై 26న చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరుతూ బుధవారం జగతగిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద గల భవన నిర్మాణ కార్మికుల అడ్డ వద్ద ఏర్పాటు చేసన కార్యక్రమంలో పలురు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల అడ్డ గౌరవ అధ్యక్షుడు, సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,అధ్యక్షుడు హరినాథ్ లతో కలిసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు లేనిదే భవనాల నిర్మాణాలు జరిగావున్నారు. ఆ భవనాలు నిర్మించే కార్మికులకు స్వంత ఇండ్లు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 సంవత్సరాల క్రితం సీపీఐ, ఏఐటీయూసీ పోరాటాల వల్ల తెచ్చుకున్న సంక్షేమ చట్టలే నేటికి కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. పెరిగిన అవసరాల కోసం చట్టాలలో మార్పులు రావాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం వసూలు చేస్తున్న సెస్ ద్వారా వస్తున్న నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేస్తే ప్రతి ఒక్కరికి ఉచిత విద్య,వైద్యం అందించవచ్చని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 5 లక్షల నుండి10 లక్షలకు బీమా సౌకర్యం పెంచాలని,సహజ మరణానికి 5 లక్షలకు పెంచాలని ,58 సంవత్సరాలు పైబడిన వారికి 4 వేల పెన్షన్ ఇవ్వాలని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలనే డిమాండ్ లతో ధర్నా నిర్వహిస్తున్నామని ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సామెల్, ముసలెయ్య, రవి, ఆశప్ప,యాదగిరి, రాములు,ఆరోగ్యం, వెంకటేష్,యాకయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను అవమానపరిచేలా కేంద్ర బడ్జెట్

- సిపిఎం చేవెళ్ల డివిజన్ ఇంచార్జి అల్లి దేవేందర్

**చేవెళ్ల జులై 24(నినాదం న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ 48 లక్షల21వేల బడ్జెట్ బడా కార్పొరేట్ లా బడ్జెట్ అని ఈ బడ్జెట్ లో పేదల సంక్షేమన్ని పూర్తిగా విస్మరించి దేశ ప్రజలకు అన్యాయం చేసారని సిపిఎం చేవెళ్ల డివిజన్ ఇంచార్జి అల్లి దేవేందర్ అన్నారు. నినాదం న్యూస్ ప్రతినిధి మాట్లాడుతూ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర ఊసే ఎత్తన్ని బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, తెలంగాణ ప్రజలు బీజేపీ ని నమ్మి 8మంది ఎంపీలను గెలిపిస్తే బీజేపీకి తెలంగాణ ప్రజలపై ఎలాంటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు తగించిందని, కేవలం రాజకీయ మిత్రులకు మాత్రమే ఆ రాష్ట్రాలు అయినా బీహార్, ఆంధ్రప్రదేశ్ లకు ఎక్కువ నిధులు కేటాహించంధం వెనుక ఆంతర్యం ప్రజలు గమనించగలరు అని అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు మోడీ అమిత్ షా ముందు నిరసన తెలియజేయాలనీ, పార్లమెంట్ భవనం ముందు ధర్నా చేసి తెలంగాణ రాష్టానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర పెద్దలకు తెలియజేయాలనీ అన్నారు లేకుంటే బీజేపీ తెలంగాణ ఎంపీలు చరిత్రహినూలుగా మిగిలి పోతారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బీజేపీ కి గుణపాఠం తప్పదని అన్నారు.

### తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగె శ్రీనివాస్**

**కోడంగల్ జులై 24 నినాదం న్యూస్**



తెలంగం కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించాం కాని దక్కింది శూన్యం అని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్ అన్నారు. రూ.48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్ద పీట వేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించలేదు, కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలకు అసంతృప్తిని మిగిల్చిన కేంద్ర బడ్జెట్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరాశ మిగిలించిందని తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి ఎనిమిది మందినీ కేంద్ర ప్రభుత్వంపై నమ్మకంతో పార్లమెంటుకు పంపితే పక్క రాష్ట్రంపై చూపించిన ప్రేమ ఈ ప్రాంతం పైన లేకపోవడం బాధాకరమైన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచి ఈ ప్రాంతంపై సవతి తల్లి ప్రేమ చూపించిందని ఇప్పటికైనా ఈ ప్రాంత ఎంపీలు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి అత్యధిక నిధులు తీసుకురావాలని లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

### తెలంగాణకు అన్యాయం

- బిఆర్ఎస్ నాయకులు పడిగళ్ళ అశోక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 23 నినాదం న్యూస్:**



పార్లమెంటులో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.48 లక్షల ఇరవై ఒక్క వేల కోట్లతో పెట్టినా కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా కేటాయించకుండా అవమాని ంచిందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ యువ నాయకులు పొడుగల్ అశోక్ అన్నారు. ని ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బుధవారం ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి ఎంపీలు మేము గెలిస్తే తెలంగాణకు నిధులు తెస్తాం మేము గెలిస్తే తెలంగాణకు నిధులు తీస్తామని తీరా బిజెపి 8 కాంగ్రెస్ 8 ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వం కాబట్టి తెలంగాణలో టిఆర్ఎస్‌కు 10 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మెడ లు వంచి తెలంగాణకు నిధులు తెచ్చి మనమే కేంద్రంలో కింగ్ మేకర్ అవుతామని చెప్పాడని, ఆంధ్రప్రదేశ్లో 16 ఎంపీలు ఉన్న చంద్రబాబు నాయుడు 15 వేల కోట్లు బడ్జెట్లో తీసుకుంటే బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ 26వేల కోట్లు తీసుకపోతే తెలంగాణ నుండి కాంగ్రెస్ ఎనిమిది బిజెపి ఎనిమిది 16 మంది ఎంపీలు ఉండి నయా పైసా తేలేరని అన్నారు. తెలంగాణలో బలమైన ప్రాంతీయ పార్టీ టిఆర్ఎస్ 10 ఎంపీ స్థానాలు గెలిచి ఉంటే కేంద్రంలో కేసీఆర్ కింగ్ మేకర్‌గా ఉండి బీహార్, ఆంధ్ర ప్రదేశ్ మాదిరిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నిధులు వచ్చి అభివృద్ధి జరిగేదని అన్నారు. చేతకాని కాంగ్రెస్ బిజెపి ఎంపీలు ఉండడం వల్లే గతంలో విభజన చట్టంలో హామీలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాళేశ్వరం ప్రాజెక్టు జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటీలు, ఏ ఒక్కటి రాలేదు అని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను పదేపదే పలకరిస్తూ ఒక్కసారి కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ఎత్తకుండా ఒక పైసా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ప్రజలను అవమానపరిచిందని దీనికి తక్షణమే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### విద్యారంగానికి తీరని అన్యాయం

- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రకాంత్

**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం న్యూస్)**



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య రంగానికి అన్యాయం జరిగిందని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం చంద్రకాంత్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని పూర్తిస్థాయిలో విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడం దారుణం అని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి 10 శాతం నిధులు కేటాయించాల్సి వుండగా అనుకున్న స్థాయిలో విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. విద్యా రంగాన్ని ప్రోత్సహించాల్సిన పాలకులు అవసరమైనమేర బడ్జెట్ కేటాయించేది మరిచి విద్యారంగానే నిర్వీర్యం చేసే దిశగా పాలనను సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత ప్రాంతాలే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా సమానమైన నిధులు కేటాయించి ఆయా రాష్ట్రాలను ప్రోత్సహించి విద్య, వైద్య రంగాన్ని అభివృద్ధికై పూర్తిస్థాయిలో పెద్దపీట వేయాలని కోరారు.

## బోడబండ తాండలో కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు



**కొడంగల్ జులై 24 నినాదం న్యూస్ :**

కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలంలోని బోడబండ తాండలో తెలంగాణ మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ముడావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా తాండవాసులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా కేసీఆర్, పదేళ్ల పాలనలో కేటీఆర్ నాయకత్వం, పనితీరును గుర్తుకుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో మల్లేష్, శంకర్, జైరాం, తుకారాం, సోమ్లా, హన్యా నాయక్, వినోద్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

## జీవకోటికి మొక్కలే ప్రాణవాయువు

- చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్



**చేవెళ్ల జూలై 24 (నినాదం న్యూస్):-**

జీవకోటికి మొక్కలే ప్రాణవాయువు అని మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని అని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల నియోజక వర్గం షాబాద్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా, చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవకోటి మనుగడకు ముక్కలే జీవన ఆధారమని, ప్రతి ఒక్కకరు విధివిగా మొక్కలు వాటిని సంరక్షించాలని అన్నారు. వాతావరణ సమస్య కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. పర్యావరణ నియంత్రణ, కాలుష్య నియంత్రణ, జీవకోటి పరిరక్షణ వంటివాటిని మొక్కల ద్వారానే కాపాడుకోవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్‌లు, శంకర్పల్లి జడ్పిటీసి, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, కార్యకర్తలు అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్

**మల్కాజిగిరి, జులై 24(నినాదం న్యూస్)**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బిజెఆర్ నగర్‌లో కోటి రూపాయలతో కొనసాగుతున్న బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మధ్యలో ఉన్న ఎలక్ట్రిక్ పోల్స్‌ను పక్కకు జరపాలని, కేబుల్ వైర్లను పక్కకు తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ యాదగిరి, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, సంపత్ రావు, లైన్ మెన్ లు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి జ్వర సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 24 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జ్వర సర్వే ప్రక్రియపై ప్రతిరోజు తనకు నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి ఎలాంటి వ్యాధులతో బాధపడే వైద్య సేవలకు వస్తున్నారని, వైద్య సేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరాయ వర్షాలు వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జ్వర సర్వే ముమ్మరంగా చేయాలని అన్నారు. జ్వర సర్వే వివరాలు పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పాము వంటి విష జంతవుల వ్యాక్సిన్, అత్యవసర మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మహాదేవపూర్, మహా ముత్తారం కాటారం, పలిమెల మండలాల్లో ఎన్ సి డి సర్వే (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెష్) చేయాలని తెలిపారు. జ్వరాలు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య క్యాంపులు నిర్వహణపై ప్రజలకు సమాచారం తెలిసేలా ముందస్తుగా ఆయా గ్రామాల్లో టాం . టాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. మహాదేవపూర్ ఆసుపత్రిలో ప్రసూతి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రసూతి వైద్యాధికారి నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఆసుపత్రుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రుల సమన్వయంతో జిల్లాలో మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉప వైద్యాధికారి డా కొమరయ్య, డా చిరంజీవి, ప్రోగ్రాం అధికారులు శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానికి

# వివక్ష ఎందుకు?

### ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్



**కేసముద్రం, జులై 24 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ప్రాంతం పై వివక్ష చూపించడం పట్ల ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆయన స్థానికంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. మూసి రివర్ డెవలప్మెంట్ కొరకు నిధులు అడిగితే అవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో ఎక్కడ కూడా తెలంగాణ పదం ఉపయోగించకుండా వివక్షతకు దారి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజె క్టుకి లక్షల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తే రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు ఏం పాపం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష చూపటం ఆందోళన కలిగించే విషయమని తమ ప్రభుత్వం ఎంతసేపు కేంద్రంతో సన్నిహితంగా ఉండాలనీ చూస్తున్నా కేం ద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో మేము స్నేహంగా ఉండాలని చూస్తున్న ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని దూరం పెట్టడం మా రాష్ట్రాన్ని అవమానపరిచి నట్లుగా భావిస్తున్నామని మా నిరసన వ్యక్తం చేస్తామని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంతో సఖ్యతగా ఉండాలని చూసినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపించడం దురదృష్టకరమని అన్నారు.

# అగ్ని వీర్ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 24 ( నినాదం న్యూస్):** అర్హత కలిగిన యువతీ యువకులు విద్యార్థులు అగ్ని వీర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎయిర్ ఫోర్స్ అధికారి సందీప్ జిల్లా యువజన క్రీడల అధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అగ్ని వీర్ పథకం పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 17 సంవత్సరాల 21 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థిని ,విద్యార్థులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. సైన్స్ గ్రూప్‌కు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగానికి చెందిన వారై ఉండాలని,ఆంగ్లం సబ్జెక్టులో50% మార్కులు కలిగి ఉండాలన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు జులై 28 లోపు అగ్నిపత్ వాయు సి డి ఎ సి.ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు మాట్లాడుతూ దేశ సేవలో అగ్ని వీర్, ఎన్ సి సి పథకాలు ఎంతగానో ఉప యోగపడతాయని తెలిపారు. గత ఏడాది కళాశాల నుండి విద్యా ర్థులు అగ్ని వీర్ పథకానికి ఎంపికయ్యారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు శాస్త్రి, కంప్యూటర్ విభాగ అధిపతి శరత్, జంతు శాస్త్ర అధ్యాపకురాలు కవిత,విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చటి మొక్కలతోనే భవిష్యత్ తరాలకు భరోసా

### వన మహోత్సవ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 24 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించిన ఎస్పి మొక్కలు నాటారు. వాతా వరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీ సు అధికారులు ముందుడాలని, ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిర్దేశిత మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్ జులై 24(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ నాయకులు,ఏపిఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ నాయకులు,ఏపిఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ప్రకృతి పరిరక్షణ సంకల్పంతో మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రేపటి తెలంగాణ భవిష్యత్తు కేటిఆర్ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ సేవ కార్యక్రమా లు నిర్వహించామని ఈ సందర్భంగా ఆకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ గంజి విజయ్ కుమార్, యూత్ నాయకులు ,రాజు,ఈశ్వర్, వినోద్, నరేష్, సాయి కృష్ణ శివ,మధు,రాజేష్,సాయి,ఎస్. కె.అత్తు,విష్ణు, యువజన నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కోదాడ,జూలై 24(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు కోదాడలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణ సమీపాన దుర్గాపురం లో గల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బొల్లం మల్లయ్య యాదవ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్ 10 సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర రథసారధి కావాలని కోరుకుంటూ కోదాడ నియోజకవర్గ ప్రజల తరపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు. పట్టణ బిఆర్ఎస్పార్టీ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు.బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ చింతా. కవితా రాధారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ,ముస్లిం మైనార్టీ, కార్మిక విభాగం నాయకులు షేక్.నయీమ్, మామిడి.రామారావు, చింతల. నాగేశ్వరరావు, కర్ల. సుందర్ బాబు, ముత్తవరపు. రమేష్, సాదిక్, సైదులు, నల్ల. భూపాల్ రెడ్డి,మాదాల. ఉపేందర్, షాకీర్, అబ్బా, అభిదర్ నాయుడు, బాదే. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బండి కొట్లు తొలగించద్దంటూ

# మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం



**కోదాడ,జూలై 24 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని బడ్డీ కొట్లను తొలగించి తమను రోడ్డున పడేయవద్దంటూ పలువురు చిరు వ్యాపారులు, బడ్డీ కొట్ల సంఘం నాయకులు బుధవారం కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీలను కలిసి వినతిపత్రం అందించారు. సంఘ గౌరవ అధ్యక్షులు షేక్. నయీమ్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తూ గత 50 సంవత్సరాల నుండి బడ్డీ కోట్లు వేసుకొని పేదలు ఉపాధి పొందుతున్నారని ఇప్పటికిప్పుడు వారిని ఖాళీ చేయిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది ఈ విలువైనటువంటి స్థలాన్ని ఆక్రమించేందుకు వచ్చిన వారిపై ధర్నాలు, పోరాటాలు చేసి ఇంతకాలం ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న పేదలందరి పట్ల దయవుంచి మినీ షాపులను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పాండురంగారావు, ఉపాధ్యక్షులు దస్తగీర్, కోశాధికారి మహమ్మద్. అలీ,సైదులు, రామారావు,సోమయ్య, వేణుగోపాలరావు,జాఫర్, అబ్దుల్ రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం: దామోదర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 24 (నినాదం న్యూస్ ):** సూర్యాపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను చిరు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకువస్తామని మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రజల సమస్య పరిష్కారమే లక్ష్యంగా 48 వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజా క్షేత్రంలోనే ఉంటే ప్రజా సమస్యలు తెలుస్తా యని అన్నారు. తమను చూసి మున్సిపల్ చైర్ పర్సన్ వార్డుల్లో తిరగడం సంతోషమని తెలిపారు. సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి, హైదరాబాద్ కు పరిమితం కాకుండా నియోజకవర్గంలో పర్యటించి ప్రజల సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందని విమర్శించారు. వారంలో మూడు రోజులు తప్పకుండా వార్డులలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,కొప్పుల వేనారెడ్డి పట్టణ అధ్యక్షుడు అంజద్ అలి,కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కక్కిరేణి శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: సిఐ.నరసింహ



**చింతపల్లి, జూలై 24 ( నినాదం న్యూస్)** విధి నిర్వహణలో డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎం. నరసింహులు సూచించారు. దేవరకొండ డిపోలో డిపో మేనేజర్ టి. రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి .సునీత తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు ప్రమాద రహిత వారోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ, సురక్షితంగా బస్సులను డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జ్ వి.సునీత , టి ఐ టు. వహీద్ , కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్ .రాఘవేందర్ రావు , సెక్యూరిటీ విభాగం సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు, సూపర్వైజర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ వాసికి రాష్ట్రస్థాయి అవార్డు



**జయశంకర్ భూపాలపల్లి , జులై 24 (నినాదం న్యూస్):** జిల్లాలోని మహాదేవపూర్ మండలానికి చెందిన జాగరి అశోక్ యదవ్ అనే యువకుడికి సీఎస్సీ ఈగవర్నెన్స్ ద్వారా ఉత్తమ సేవలందించినందుకుగాను రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇండియా ద్వారా గ్రామీణ స్థాయిలో వీఎల్ఈ(విలేజ్ లెవెల్ ఎంటర్ ప్రెన్యూర్) ఆన్లైన్ ద్వారా పీఎం కిసాన్, పీఎం విశ్వకర్మ, ఈశ్రమ్,టెలీ లా, ఆధార్ అప్డేట్, పాన్ కార్డు, బ్యాంకింగ్ వంటి సర్వీసుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిందంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది మందిని ఎంపిక చేయగా అందులో అశోక్ కు అవకాశం కలిగింది. కామన్ సర్వీస్ సెంటర్ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా సిఎస్సీ దివాస్ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ లోని సెస్ ఆడిటోరియంలో నిర్వహించగా సెర్ప్ స్టేట్ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో సీఎస్సీ స్టేట్ హెడ్ సునీల్ రెడ్డి, మోడల్ సీఎస్సీ రాష్ట్ర సీనియర్ మేనేజర్ బెతోజు హరికృష్ణ, భూపాలపల్లి జిల్లా మేనేజర్ రేపాల మాధురి, వీఎల్ఈలు ఉన్నారు.

# డిగ్రీ ఫలితాలలో త్రివేణి డిగ్రీ కళాశాల హవా



**కోదాడ,జూలై 24(నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో కోదాడ త్రివేణి డిగ్రీకళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన ఆర్ .భాగ్యలక్ష్మి రెండవ సెమిస్టర్ లో 10/10 జిపిఏ గ్రేడ్,నాలుగో సెమిస్టర్‌లో ఎం.డి దానిష్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్ లో దొంగరి స్వస్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జిపిఏ గ్రేడ్ సాధించారు.త్రివేణి డిగ్రీ విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, జూలై 24 (నినాదం న్యూస్):** యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ముఖ్య అతథిగా హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నట్వ గిరిధర్,ఎల్లంకి అశోక్, అక్రం యాదవ్,మర్రు రామారావు,కాయితి బచ్చిరెడ్డి,రమావత్ కొండల్ నాయక్,దండేటికార్ ప్రసాద్,శంకర్ నాయక్, జెల్ల యాదగిరి , వందనపు ఆంజనేయులు,రమావత్ మాంత్య నాయక్,జర్పుల రాజు,యం.డి ఖాలేద్,బాదేపల్లి నీరంజన్,దాసరి తిరుపతి,సిమర్ల శ్రీను యాదవ్,ఆంగోత్ రవి,నల్ల శంకర్,గడ్డం శేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ నేత జన్మదిన వేడుకలు....




**హుజూర్‌నగర్, జూలై 24(నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బుధవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేకును కత్తిరించి పంపిణీ చేశారు. కేటీఆర్ లాంగ్ లివ్ అంటూ నినాదాలు చేస్తూ కేటీర్ కు శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ కెఎల్ఎన్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్‌లు మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణలోఐటీ రంగానికి ఉజ్వల భవిష్యత్తును అందించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిపారన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చి ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారాని తెలియజేశారు. నాడు యావత్ ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూచేలా ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైన కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అద్భుతమైన ఐటీ పాలసీని రూపొందించారన్నారు. అంతేకాక రాజకీయాల్లోకి వచ్చే నేటి యువతరానికి కేటీఆర్ జీవితం ఒక ప్రేరణ అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబి,మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, అన్నెం శిరీష కొండారెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, గల్లా సైదులు, అద్దంకి సైదేశ్వర రావు, పచ్చిపాల ఉపేందర్, చింతకాయల మల్లయ్య,పారేపల్లి నరసింహారావు, చంద్రమౌళి, సుందరయ్య, నరసింహారావు, శ్రీను, ఎస్.కె నయీమ్, ఎస్ సత్యనారాయణ, టి నరసింహారావు, కర్నే నాగరాజు, ఇట్టి మల్ల మధు, దుండిగల మల్లేష్, నాగరాజునాయుడు,వేముల వీరాంజి, గొబ్బి రాము, గోపి, రవి, రాజశేఖర్, జక్కుల వెంకటేష్, పుష్ప, రహిమ, ఉష, భవాని,లక్ష్మి,బాల సైదా, జయరాం వేముల అఖిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్ జులై 24(నినాదం న్యూస్)**సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 50ని రద్దు చేయాలని చౌటుప్పల్ బార అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. బార్ సోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ రెవి న్యూ డివిజన్ చౌటుప్పల్ అని ఏసీపి కార్యాలయం మున్సిపాలిటీ కేంద్రం జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్ సబ్ కోర్ట్ ఏర్పాటు చేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయవ్యవస్థ ఉండాలని అన్నారు. కావున సబ్ కోర్ట్ ని చౌటుప్పల్ ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు, న్యాయవాదులకు అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపినారు. జీవో నెంబర్ 50 రామన్న పేటలో సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేస్తూ వెలుబడిన జీవోని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసినారు. 60% కేసులు ఉన్న చౌటుప్పల్ జురడిక్షనీ కాదు అని 40% కేసులు ఉన్నటువంటి రామన్నపేట కోర్టుకి సబ్‌కోర్ట్‌ని ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్‌కి అన్యాయం జరిగిందని వాపోయారు. 3రోజులపాటు కోర్టును బాయికట్టు చేస్తున్నామని తెలిపారు. చౌటుప్పల్‌లో సబ్ కోర్ట్‌ను ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని తెలిపినారు. కార్యక్రమంలో బారసోసి యేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, ట్రెజరర్ పీ మైపాల్ రెడ్డి, ఎగ్జిట్ కమిటీ సభ్యులు జై శేఖర్, జె శ్రీశైలం, రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి, సీనియర్ న్యాయవా దులు ముత్యాల సత్తి రెడ్డి, ఎలమొని శ్రీనివాస్,తడక మోహన్, బాల్యం వెంకట చలపతి,ఎస్సార్ బిక్షపతి, పి బిక్షమయ్య, వాకటి నరసింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, డి శ్రీశైలం, పాల పరమేష్, ఎండి ఖయ్యూం పాషా, రాఘవేంద్ర, మేడి సత్యనారా యణ, జ్యోతి, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బడులు తెరిపించేందుకు చర్యలేవీ.?



**నూతనకల్ జూలై 24నినాదం న్యూస్):** ప్రతి గ్రామపంచాయతీ ఆవాసంలో ఒక పాఠశాల ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులు లేక మూతపడిన అన్ని పాఠశాలలను తెరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ఇంతవరకు తేల్చు కోలేదని బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. జిల్లావ్యాప్తంగా 80 పాఠశాలలు ఉన్నాయని మూతబడిన పాఠశా లలన్నిటిని తేర్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ పెం డింగ్ డిఏను వెంటనే చెల్లించాలని ప్రతి బడికి సర్వీస్ పర్సన్ నియమించాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో మండల శాఖ నాయకులు అబ్రహం,నరసింహ చారి, యాదగిరి ,వెంకన్న, సైదులు, సిద్ధిక్ భాష, దేవేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి తీవ్ర అన్యాయం..

### బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్



**కోదాడ,జూలై 24(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగా నికి తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో తెలం గాణలో నవోదయ పాఠశాలలు కేంద్రీయ విశ్వవిద్యాల యాలు మెడికల్ కాలేజీలు తదితర ప్రాముఖ్యత కలిగిన విశ్వవిద్యాల యాలను తెలంగాణకు కేటాయించకపోవడం తీవ్రఅన్యా య మని యూనివర్సిటీలలో మౌలికసదుపాయాలకు శాశ్వత నిర్మా ణాలకు బడ్జెట్ కేటాయించకపోవడం విచారకరమన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం



- బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా
- తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష
- అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్, బిజెపిలను నిలదీస్తాం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్లో ఆయన బడ్జెట్ ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఢిల్లీలో తిరుగుతూ సోషల్ మీడియాలో హెక్టిక్ డే అని పెట్టారని, హెక్టిక్ డే అని తిరుగుతూ కనీసం సెప్టిక్ ట్యాంక్ కట్టే పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ 15 వేల కోట్లు బడ్జెట్లో తీసుకువెళ్లారని, కనీసం తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తేకపోవడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రజలు బిజెపికి 8 పార్లమెంట్ సీట్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చూపించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో చరో 8 గెలుచుకున్నప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై వివక్ష చూపిస్తే కనీసం ఖండించకుండా ఏమి చేస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. పంజాబ్ కు బడ్జెట్లో అన్యాయం జరిగిందని వారి ఎంపీలు అక్కడే నిరసన తెలిపారని, తెలంగాణ ఎంపీలు మౌనం ఎందుకు పాటిం చారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష అని అన్నారు. బడ్జెట్ విషయంలో అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి లను నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా రెండు పార్టీల ఎంపీలు డ్రామాలు ఆపి తెలంగాణ హక్కుల కోసం కొట్లాడాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు రుణమాఫీ రెండు లక్షలు ఏకకాలంలో చేశామని పేపర్ యాడ్స్ ఇచ్చుకుంటున్న కాంగ్రెస్ను నిలదీస్తామని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఎవరికి ఇచ్చారో చూపించాలని, లక్ష రూపాయల రుణమాఫీ లోనే చాలా మందికి రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మల్యాల ,జులై 24 (నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు జన్మదిన వేడుకలను మల్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించాయి. స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్య క్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ బోయిన్ పెల్లి మధుసూదన్ రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, కోటేశ్వర్ రావు, మిట్టపల్లి దశరథం, సామల దేవరాజ్యం, కొంక నరసయ్య, జున్ను సురేందర్, బాలయ్య సంజీవ్, గుడిసె రవి, ఇప్పటి పాముల రాజేందర్, సంఘ సత్యనారాయణ, మండలం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టి బిర్యానీ పాయింట్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ

- నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తాం
- శాంపిల్స్ సేకరించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత




**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్)** కరీంనగర్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత బుధవారం జమ్మికుంటలోని ఆర్టి బిర్యానీ పాయింట్లో తనిఖీలు చేశారు. సదరు హోటల్లో బిర్యానిపై ఫిర్యాదు రాగా, జమ్మికుంటకు వచ్చి శాంపిల్స్ను సేకరించినట్టు ఫుడ్ఇన్ స్పెక్టర్ వెల్లడిం చారు. ఆహార పదార్థాల నాణ్యత ప్రమా ణాలను పరిశీలించేందుకు శాంపిల్స్ను టెస్టింగ్కోసం హైదరాబాద్కు ల్యాబ్కు పంపించినట్టు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఫలితాలు 25రోజుల్లో వస్తాయని పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోకి ఫుడ్ ఇన్స్పెక్టర్ వచ్చిన విషయం తెలుసు కొని పట్టణం లోని పలు హోటళ్లను నిర్వాహకులు మూసివేశారు. మున్సిపల్ శాఖతో సమ న్వయం చేసుకొని.. మరో సారి హోటళ్లను విస్తృతంగా తనిఖీ చేయనున్నట్టు ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత స్పష్టం చేశారు. స్థానికంగా హోటల్ నిర్వాహకులకు సమాచారమిచ్చి.. మున్సిపల్ విభాగ సమన్వయంతో మరో సారి తనిఖీలు నిర్వహిస్తామని ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత వెల్లడించారు. మున్సిపల్ శాఖ సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తే.. ఒకే సమయంలో శాంపిల్స్ సేకర ణతోపాటు అపరిశుభ్రతపై మునిసిపల్శాఖ వారు జరిమానా విధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రగతి ప్రధాత ప్రజాభిమాన నేత కేటిఆర్



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్):** నవ శకానికి నాంది పలికిన నాయకుడు నవతరానికి నడక నేర్పిన నాయకుడు మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా స్థానిక తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్.పార్టీ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆధ్వ ర్యంలో బారి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి అనంతరం పూల, పండ్ల మొక్కలు మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ వై.సునీల్ రావు మాజీఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,మైఖేల్ శ్రీనివాస్, వరప్రసాద్, పటేల్, గుంజపడుగు హరిప్రసాద్, కేంసారపు తిరుపతి, దండే రాము, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బీ.ఆర్.ఎస్,కార్పొరేటర్లు, బీఆర్ఎస్.పార్టీనాయకులు,బీఆర్ఎస్.పార్టీ ప్రజా ప్రతినిధులు,బీ.ఆర్.ఎస్.పార్టీ కార్యకర్తలు బీ.ఆర్.ఎస్. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నివర్గాలను సంతృప్తి పరిచిన బడ్జెట్ ..

**బిజెపి పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు**



**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఏమనాలో తెలవక కేవలం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నందుకు వ్యతిరేకించాలని మాత్రమే ఈ బడ్జెట్ మీద ప్రతిపక్ష పార్టీల నాయకులు నిందలు వేస్తున్నారు. ముఖ్యంగా మౌలిక వసతులకోసం, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్ పరిమితినీ పెంచటం, మహిళలకు ఆస్తి రిజిస్ట్రేషన్ ఛార్జీల తగ్గింపు, మౌలిక వసతులు, వ్యవసాయ రంగానికి పెద్ద పీట కోటి మంది రైతులు ప్రకృతి సేద్యం చేసే విధంగా చర్యలు, రక్షణ రంగ బలోపేతం కోసం, పేదవారి గృహ నిర్మాణాలకోసం, అంతరిక్ష పరిశోధనల కోసం ఇలా అన్ని పేద మధ్య అన్నీ తరగతుల కోసం ఈ బడ్జెట్ కేటాయింపు లు జరిగాయి, ఈ బడ్జెట్ మెజారిటీ ప్రజలకు ఆమోదయోగ్యమాగా ఉందని హుజూరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఒక ప్రకటనలో తెలిపారు..

## రుణాల లక్ష్యాలను చేరుకోవాలి...

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**జగిత్యాల, జూలై 24(నినాదం న్యూస్):** ఆగస్టు 15 నాటికి 50 కోట్ల రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అర్హులైన వినియోగదారులను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు చేయుటకు యూనియన్ బ్యాంక్ ఆర్ఎచ్ అరుణ సవితా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ అన్ని మేనేజర్లు, ఎస్ఈఆర్పీ మేప్మా బృందాలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి 50 కోట్ల రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అర్హులైన వినియోగదారులను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎస్ఈఆర్పీ మరియు మేప్మా బృందాలను ఆదేశించారు. మండలవారీగా పురోగతిని, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి మహిళలకు రుణాలు సులభతరం చేయడానికి అన్ని ఫీల్డ్ ఫంక్షనరీలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. అదనంగా, పెద్ద రైస్ మిల్లు లను గుర్తించేందుకు సంబంధిత విభాగాలను కలెక్టర్ ఆదేశించారు, బ్యాంకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఏ జి ఎమ్ సివ కోటయ్య, డి ఆర్ డి ఏ పిడి సంపత్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ పాల్గొన్నారు.

## స్కూల్లో ఓపెన్ జిమ్కు భూమి పూజ

**కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్**



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్):** ఈరోజు కొత్తపల్లి మండలంలోని బావుపేటలో స్కూల్లో ఓపెన్జిమ్ మార్కెట్ రోడ్డులో హైమాస్ట్ లైట్కి భూమిపూజ చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, దుర్గం అంజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ఓరుగంటి చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దావా ప్రభాకర్, దికొండ రవీందర్, వీరమల్లు, దుర్గం శ్రీనివాస్, అమర్శెట్టి కనకయ్య, కోడూరు శ్రీనివాస్, మురళి,రాజా గౌడ్, శంకర్, రవి, అజయ్ ఆరె మల్లేశం, కాశి పాక శంకర్, అవద గోని శ్రీనివాస్, బత్తిని గణేష,గంగరాజు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి..

**జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాముల యాదవ్**



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 20 శాతం ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాముల యాదవ్ డిమాండ్ చేశారు. ఈరోజు కరీంనగర్లో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బండి మల్లన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా, జాతి అధ్యక్షులు మేకల రాముల యాదవ్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వాన్ని 4 డిమాండ్స్ చేశారు. అందులో ఒకటి రాష్ట్రంలో 20 శాతం ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి వర్గంలోకి తీసుకోవాలని రెండో డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లను నియమించి కార్పొరేషన్ కు 5000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, మూడవ డిమాండ్ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వెంటనే గొర్ల మేకల సొసైటీ ఎలక్షన్ నిర్వహించి చైర్మన్ డైరెక్టర్లను నియమించాలని 4 డిమాండ్ రెండో విడత గొర్ల పంపిన వెంటనే చేపట్టి గొర్ల కాపరుల అకౌంట్లో డబ్బులు వేయాలి ఐదవ డిమాండ్ రాష్ట్రంలో సర్పంచి, ఎంపీటీసీ,జెడ్పిటిసి లకు జనాభా ప్రతిపాదికన పదవులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు, లేనిపక్షంలో ప్రభుత్వంపై పోరాటం తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్, మర్రి ఓదెల యాదవ్, ఆట్ల కొండయ్య యాదవ్, వేల్పుల కొమురయ్య యాదవ్, గుండవెని ప్రవీణ్ యాదవ్, కత్తెర లక్ష్మయ్య యాదవ్, కత్తెర రాజు యాదవ్,అలుపుల కమలాకర్ యాదవ్, పాశం తిరుపతి యాదవ్, వేల్పుల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితల రాజేశ్వర్రావు వర్ధంతి

- హాజరైన పలువురు కాంగ్రెస్ నాయకులు.
- తాత ఆశయాలను కొనసాగిస్తా, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్.
- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు.
- కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అభిమానులకు కృతజ్ఞతలు: ప్రణవ్





**జమ్మికుంట, జులై 24 (నినాదం న్యూస్):** రాజకీయ దురంధరుడు, స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వర రావు ఆశయాలను కొనసాగించడమే తన లక్ష్యమని,వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తాననీ హుజురాబాద్ కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురా బాద్ పట్టణంలో వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,మానకొండూర్ మాజీ శాసనసభ్యుడు ఆరపల్లి మోహన్తోపాటు హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మం డలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రణవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారు ఏది అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయడమే కాకుండా,పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తనవంతు పాత్ర పోషించారని ఆయన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలిక పాఠశా లకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు. తన స్వగ్రామ మైన సింగపూర్కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్దిపేట గవర్న మెంట్ కాలేజీలో సీటు వచ్చిందని తాత పేరు మీద విద్యకు అవ సరం అయ్యే అన్ని ఖర్చులను నేనే చూసుకుం టున్నానని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ దవాఖాన లోనీ రోగులకు ఉచి తంగా పండ్లు పంపిణీ చేశారు. విద్య,వైద్యం, పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు. కార్యక్రమంలో వోడితల రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వోడితల రాజేశ్వరరావు వర్ధంతి

**ఆయన సేవలు చిరస్మరణీయం, మహిళా కాంగ్రెస్ నేతలు**



**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్):** మాజీ రాజ్యసభ సభ్యులు వొడితెల రాజేశ్వరరావు 13 వ వర్ధంతిసందర్భంగా వారి మనుమడు హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో తులసి రాజేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన హుజురాబాద్ జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళా పట్టణ శాఖ అధ్యక్షులు వేముల పుష్పలత పూదరి రేణుక శివకుమార్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన రాజకీయాలకు మారుపేరు రాజేశ్వరరావు అని అలాంటి మహెూన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని అయినప్పటికీ తాత వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఆయన బాటలో పదిమందికి సేవ చేస్తూ స్వచ్ఛమైన రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఓడితల ప్రణవ్బాబు ఆయన లేని లోటును తీరుస్తున్నారని వారు రాబోయే రోజుల్లో హుజురాబాద్ ప్రణవ్బాబు అని వారు అనంతరం ప్రణవ్తో కలిసి రాజేశ్వరరావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సునీత లక్ష్మి తిరుమల,పొన్నగంటి స్వప్న, రిబ్క, స్వప్న తదితరులుమహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వోడితల రాజేశ్వరరావుకు ఘన నివాళులు

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వోడితల.
- తుమ్మనపల్లి పిఎసిఎస్ చైర్మన్ సుగుణాకర్ రావు.



**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్) :** నిస్వార్థ రాజకీయాలకు చిరునామా వోడితల కుటుంబం అని ఎంతోమంది పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు స్వర్గీయ వోడితల రాజేశ్వరరావు అని అలాంటి మహనీయుడు నేడు భౌతికంగా మన నుండి దూరమై 13 సంవత్సరాల అయినప్పటికీ ఆయన యాదిలో ఆయన అడుగుజాడల్లో నడవడం సంతోషంగా ఉందని తుమ్మనపల్లి పిఎసిఎస్ చైర్మన్ సుగుణాకర్ రావు అన్నారు. రాజేశ్వరరావు 13 వ వర్ధంతిని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల ఒడితల రాజేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సుగుణాకర్ రావు మాట్లాడుతూ, తాతకు తగ్గ మనవడిగా నాడు రాజేశ్వరరావు నేడు ప్రణవ్ బాబు ప్రజల కోసం వారు చేస్తున్న కృషి మరువలేనిదని ఆయన అన్నారు. నిస్వార్థ రాజకీయ సేవకులుగా వొడితల కుటుంబానికి మంచి పేరు ఉందని నాటి నుండి నేటి వరకు వారు ఎంతోమందికి సహాయ సహకారాలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఆమహనీయుడు ఆశీస్సులతో రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రణవ్ బాబు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మరోసారి రాజేశ్వరరావుకు నివాళులు అర్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డి రాజు, నాయకులు మిడిదొడ్డి శ్రీనివాస్ రమేష్ రియాజ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలో పారమిత విధ్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్ ):** ఇటీవల కరీంనగర్ పట్టణంలో విశ్వనాథ్ చెస్ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత విధ్యార్థులు మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల 2రోజులపాటు కరీంనగర్ పట్టణంలో విశ్వనాథ్ చెస్ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 7 సంవత్సరాల విభాగంలో 2 వతరగతి చదువుతున్న డి. శ్రీతన్ ప్రథమ స్థానాన్ని 1000 రూపాయల నగదు పురస్కారాన్ని, 9 సంవత్సరాల విభాగంలో 5 వతరగతి చదువుతున్నబి. నాగత్రిభువణి ద్వితీయ స్థానం 500 రూపాయల నగదు పురస్కారాన్ని, 5 వతరగతి చదువుతున్న ఎం. అభిజ్ఞ తృతీయ స్థానాన్నికైవ సం చేసుకున్నారు. అలాగే 11సంవత్సరాల విభాగంలో 6 వతరగతి చదువుతున్న బి.అమన్ రామ్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని 1000 రూపాయల నగదు పురస్కారాన్ని అందుకు న్నారు. రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విధ్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు కె. నాగరాజును పారమిత పాఠశాలల అధినేత డా:ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.గెలుపొందిన విధ్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, ఇ.వినోద్ రావు, టియస్.వి.రమణ, వియుయం.ప్రసాద్, హన్మంత రావు ప్రధానో పాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## బోనం ఎత్తిన చైర్పర్సన్ అడువాల జ్యోతి



**జగిత్యాలజూలై 24(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడలేశ్వరా స్వామి, వీరమ్మ బోనాల పండుగ ఉత్సావాలు, బేడ బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలోఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల్లో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని బోనం ఎత్తుకొని మహిళలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణ ప్రజల అందరిని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల కౌన్సిలర్ వారణాసి మల్లమ్మ తిరుమలయ్య, మహిళలు, బేడ బుడగ జంగం సంఘ నాయకులు, రజక సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల,జూలై 24 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారామారావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి,కార్యాలయం ఆవరణలో చెట్లను నాటారు. అనంతరం పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత సురేశ్ తో పాటు పార్టీ నాయకులు వాల్లెం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్)** లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో కోల అన్నా రెడ్డి లావణ్య కుమారుడు కిశే.కోల ఆదిత్య 2వ వర్ధంతి సందర్భంగా, బుధవారం బొమ్మకల్ సెంటర్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద వలస కూలీలకు 120 కి పైగా అల్పార వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది. కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్ కొల అన్నారెడ్డి, జోన్ చైర్మన్ చింతల కిషన్ పటేల్, బొమ్మకల్ క్లబ్ ప్రెసిడెంట్ కామిరెడ్డి నరసిం హారెడ్డి, సెక్రెటరీ బట్టు రాజేందర్, ఆసిరి సుమన్, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవని

# గ్లోయింగ్ స్కిన్ పొందడానికి



సహజ గ్లో ఆరోగ్యకరమైన చర్మం యొక్క ముఖ్యమైన సూచిక. అయినప్పటికీ, బిజీ జీవనశైలి, కఠినమైన పని షెడ్యూల్‌లు, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం, కాలుష్యం మరియు హానికరమైన సూర్యకాంతి వంటి అంశాలు మీ చర్మాన్ని డల్ మరియు డ్రైగా మార్చగలవు. ఇవన్నీ మీ జీవితంలో భాగమే. మీరు వాటిని దాటవేయలేరు. అయితే, అలోవెరా జెల్ మరియు కొబ్బరి నూనె వంటి ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల మీ చర్మాన్ని అన్ని సీజన్లలో మరియు వాతావరణంలో మెరుస్తూ ఉంటుంది. కలబంద వివిధ చర్మ సమస్యలకు సహజ నివారణ. అలాగే కొబ్బరి నూనె చర్మ ఆరోగ్యానికి అవసరమైన సంతృప్త కొవ్వుల యొక్క అద్భుతమైన సహజ మూలం. కలిసి ఉపయోగించినప్పుడు, అవి హైడ్రేటింగ్ శక్తి. ఈ రెండు స్కిన్ కేర్ కాంపోనెంట్స్ మెరిసే చర్మాన్ని పొందడానికి మీకు ఎలా సహాయపడతాయో ఈ కథనంలో తెలుసుకోండి. కలబంద అలోవెరా, సాధారణంగా ఇంట్లో పెరిగే మొక్కగా, చర్మ సంరక్షణ మరియు జుట్టు సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కలబంద అన్ని చర్మ సమస్యలను ఎండిపోకుండా సహజంగా నయం చేయడమే కాకుండా, మీకు శుభ్రమైన మరియు స్పష్టమైన చర్మాన్ని అందిస్తుంది. అలోవెరా జెల్ అనేది మొక్క ఆకుల లోపల కనిపించే స్పష్టమైన జెల్ లాంటి ద్రవం, ఇందులో విటమిన్లు, ఎంజైమ్‌లు, మినరల్స్, కార్బోహైడ్రేట్లు, లిగ్నిన్, సపోనిన్లు, సాలిసిలిక్ యాసిడ్‌లు మరియు అమైనో ఆమ్లాలు వంటి 75 క్రియాశీల పదార్థాలు ఉంటాయి. కాక్టస్ యొక్క కొన్ని చర్మ ప్రయోజనాలను చూద్దాం. సహజ మాయిశ్చరైజర్ కాక్టస్ ఒక సహజ మాయిశ్చరైజర్. ఇది కాంతి మరియు కొవ్వు రహితంగా ఉంటుంది. దీని స్లిమ్ స్ట్రక్చర్ చర్మ కణాలలోకి చొచ్చుకుపోతుంది మరియు పొడి చర్మాన్ని లోపలి నుండి తేమ చేస్తుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా మరియు తేమగా మారుస్తుంది. అదే సమయంలో పొడి మరియు హార్డ్ పాచెస్ పరిగణిస్తుంది. అలోవెరా చర్మంలో తేమను నిలుపుకోవడమే కాకుండా, జిగురుగా కూడా పనిచేస్తుంది. అందువలన చర్మ కణాల పై పొర కలిసి ఉంటుంది. ఫలితంగా మృదువైన మెరిసే చర్మం లభిస్తుంది. సున్నితమైన మరియు జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఇది అద్భుతమైన మాయిశ్చరైజర్‌గా నిరూపించబడింది. మీరు పొడి శీతాకాలపు నెలలు లేదా వేసవిలో తేలికపాటి మాయిశ్చరైజర్ కోసం చూస్తున్నట్లయితే, కలబంద మీకు గొప్ప ఎంపిక. సన్ బర్న్ నుండి ఉపశమనం కలిగిస్తుంది కలబందను "బర్నింగ్ ప్లాంట్" అని కూడా అంటారు. ఎందుకంటే ఇది సూర్యరశ్మిని గ్రహించగలదు. కలబంద దాని శోథ నిరోధక మరియు ప్రశాంతత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కాక్టస్‌లో పాలీశాకరైడ్‌లు ఉంటాయి. ఇది చర్మ పునరుత్పత్తికి మరియు కొత్త చర్మ కణాల ఏర్పాటులో సహాయపడుతుంది. ఇందులో కార్బాక్సిపెప్టిడేస్ అనే పెయిన్ కిల్లర్ కూడా ఉంటుంది. మనం కాక్టస్‌ను ఉపయోగించినప్పుడు ఇది మనకు ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తుంది.



# జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరగాలంటే



**ఒత్తైన, పట్టులాంటి, పొడవాటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయి కోరుకుంటుంది. దీని కోసం రకరకాల నూనెలు, ప్యాక్‌లు, ట్రీట్మెంట్‌లు ట్రై చేస్తూ ఉంటారు. అయితే ఈ రోజుల్లో లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం వంటి కారణాల వల్ల.. హెయిల్ ఫాల్ సమస్య ఎక్కువైంది. హెయిర్ ఫాల్ కంట్రోల్ చేయడానికి, జుట్టు ఒత్తుగా పెరగడానికి కొన్ని న్యాచురల్ ప్యాక్స్ సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.**

## కొబ్బరినూనె, కొబ్బరిపాల మాస్క్..



ఒక గిన్నెలో బాగా పండిన అరటిపండు, కొబ్బరినూనె వేసుకొని, మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్ర మాన్ని విడిగా ఒక గిన్నెలోకి తీసుకొని అందులో కొద్దిగా కొబ్బరిపాలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని కురులకు బాగా పట్టించి చేతివేళ్లతో కుదుళ్ల వద్ద మర్దన చేయాలి. 20 నుంచి 30 నిమిషాలు ఆరనిచ్చి.. తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదగడమే కాదు.. పట్టులా మృదువుగా మారుతుంది.



**అవిసె గింజలతో..** రెండు స్పూన్ల అవిసె గింజల్లో ఒకటిన్నర కప్పు నీళ్లు వేసి మరిగించాలి. నీళ్లు సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారిన పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరి నూనెను చేర్చాలి. హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ, హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా మునివేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. అవిసె గింజల్లో కొవ్వులు జుట్టుక పోషణ అందించి.. దృఢంగా మారుస్తాయి.

**కొబ్బరి నూనె గుడ్డు..**

కొబ్బరినూనెలో కోడిగుడ్డులోని పచ్చసొన, చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు. ఈ మాస్క్‌ను హెయిర్‌కు ప్యాక్‌లా వేసి ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**కలబంద, కొబ్బరినూనె..**

కలబంద గుజ్జు, కొబ్బరినూనె చెంచా చొప్పున తీసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమం జుట్టుకు పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో జుట్టు శుభ్రం చేసుకోవాలి.

**మెంతుల ప్యాక్..**

మెంతుల జుట్టుకు పోషణ అందిస్తాయి. మెంతులను పెరుగుతో కలిపి నానబెట్టాలి. రెండు గంటల సమయం తరవాత వాటిని పేస్టులా చేసుకొని జుట్టుకు ప్యాక్‌లా వేయాలి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి.. మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

నినాదం మార్కెట్

# నష్టాల్లో కొనసాగుతున్న మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. నిన్న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం సైతం మార్కెట్‌లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 80,343.38 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. అదే సమయంలో నిఫ్టీ సైతం ఫ్లాట్‌గా ట్రేడవుతున్నది. ప్రారంభ ట్రేడింగ్ సెషన్‌లో ఐటీసీ 2శాతం పెరగ్గా.. బజాజ్ ఫైనాన్స్ షేర్లు 2శాతం బలహీనపడ్డాయి. ప్రస్తుత సెన్సెక్స్ 121 పాయింట్ల నష్టంతో 80,307 వద్ద కొనసాగుతున్నది. నిఫ్టీ 35.2 పాయింట్లు పతనమై.. 24,443.2 వద్ద ట్రేడవుతున్నది. మార్కెట్‌లో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, ఐటీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభాల్లో కొనసాగుతుండగా.. టాటా కన్జ్యూమర్ ప్రోడక్ట్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే, హెచ్‌యూఎల్, గ్రాసిమ్ నష్టాల్లో కొనసాగుతున్నాయి.

## స్వల్ప నష్టాల్లో ట్రేడవుతున్న స్టాక్‌మార్కెట్లు

దేశీయ స్టాక్‌మార్కెట్లు బుధవారం ఉదయం స్వల్ప నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:23 సమయానికి నిఫ్టీ 16 పాయింట్లు తగ్గి 24,464కు చేరింది. సెన్సెక్స్ 34 పాయింట్లు నష్టపోయి 80,392 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 104.3 పాయింట్ల వద్దకు చేరింది. క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 81.5 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.26 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో నష్టాలతో ముగిశాయి. ఎస్ అండ్ పీ 0.16 శాతం, నాస్‌డాక్ 0.06 శాతం నష్టపోయాయి. వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ స్టాక్ మార్కెట్‌ను మెప్పించలేకపోయింది. దాంతో మంగళవారం నష్టాల్లోకి చేరుకుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగ సమయంలో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన సూచీలు చివరికి స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ సెక్యూరిటీలపై సెక్యూరిటీ లావాదేవీల పన్ను(ఎస్‌టీటీ), స్వల్పకాలిక మూలధన రాబడి(ఎస్‌టీసీజీ), ధీర్ఘ కాలిక మూలధన రాబడి(ఎల్‌టీసీజీ)లపై పన్నుల పెంపు ప్రతిపాదనలు ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి.

# ఎఫ్‌డి రేట్లను పెంచిన హెచ్‌డీఎఫ్‌సీ




మీలో ఎవరికైనా బ్యాంక్‌లో ఖాతా ఉంటే.. మీకు శుభవార్త. వాస్తవానికి, బడ్జెట్ తర్వాత దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎఫ్‌డి రేట్లను పెంచింది. నిర్దిష్ట వ్యవధిలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను బ్యాంక్ మార్చింది. రూ.3 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రేటును 20 బేసిక్ పాయింట్లు పెంచింది. దింతో వినియోగదారులుపై అధిక రాబడిని పొందుతారు. బ్యాంక్ 4 సంవత్సరాల 7 నెలలు అంటే 55 నెలల్లో మెచ్యూర్ అయ్యే కోసం 7.40% వడ్డీ రేటును అందిస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్‌లకు 7.90% అధిక రాబడిని అందిస్తోంది. బ్యాంక్ పెంచిన కొత్త రేట్లు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. 7 నుండి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ సాధారణ ప్రజలకు 3% వడ్డీ రేటును అందిస్తోంది. 30 నుండి 45 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 3.50% వడ్డీ ఇవ్వబడుతుంది, అయితే 46 రోజుల నుండి ఆరు నెలల లోపు మెచ్యూరిటీ ఉన్న ఎఫ్‌డిలపై 4.50% వడ్డీ ఇవ్వబడుతుంది. ఆరు నెలల కంటే ఎక్కువ, తొమ్మిది నెలల లోపు మెచ్యూరిటీ ఉన్న డిపాజిట్లపై బ్యాంక్ 5.75% వడ్డీ రేటును అందిస్తుంది. తొమ్మిది నెలల నుండి ఒక సంవత్సరం లోపు మెచ్యూరిటీ ఉన్న డిపాజిట్లపై బ్యాంక్ 6% వడ్డీ రేటును అందిస్తోంది. ఒక సంవత్సరం నుండి 15 నెలల లోపు మెచ్యూరిటీ ఉన్న లకు 6.60% వడ్డీ రేటు లభిస్తుంది. అయితే 15 నెలల నుండి 18 నెలల లోపు మెచ్యూరిటీ ఉన్నలకు 7.10% రాబడి లభిస్తుంది. మెచ్యూరిటీ వ్యవధి 18 నెలల నుండి 21 నెలల కంటే తక్కువ ఉన్న లపై బ్యాంక్ 7.25% వడ్డీని అందిస్తుంది. అలాగే 21 నెలల నుండి రెండు సంవత్సరాల పదకొండు నెలల లోపు మెచ్యూరిటీ డిపాజిట్లపై 7% వడ్డీ రేటును అందిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2 సంవత్సరాల 11 నెలలు లేదా 35 నెలల ని 20 ప్రాథమిక పాయింట్లు పెంచింది. పెంచిన తర్వాత దానిపై వడ్డీ రేటు 7.15 శాతం నుండి 7.35 శాతానికి పెరిగింది. ఇది కాకుండా.., 4 సంవత్సరాలు 7 నెలలు లేదా 55 నెలల్లో మెచ్యూర్ అయ్యేలపై వడ్డీ రేటును బ్యాంక్ పెంచింది. దింతో అది 7.20% నుండి 7.40%కి పెరిగింది.

# ఒక్కరోజులోనే రూ.2750 తగ్గిన బంగారం!

బంగారం కొనుగోలు దారులకు 'గోల్డెన్' న్యూస్. గత ఆరు రోజులుగా వరుసగా తగ్గుతూ వచ్చిన పసిడి ధరలు.. నేడు ఊహించని రీతిలో తగ్గాయి. నేడు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.2750 తగ్గింది. దాంతో బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,950గా నమోదైంది. అదే సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాములపై రూ. 2990 పతనమై.. రూ.70,860కి దిగొచ్చింది. ఒక్కరోజులోనే పసిడి ధరలు ఇంతలా పతనమవడానికి కారణం కేంద్ర బడ్జెట్. బంగారం, వెండి వంటి వాటిపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గిస్తున్నట్లు బడ్జెట్ 2024లో తెలిపారు. దీంతో గోల్డ్, సిల్వర్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఇటీవలి కాలంలో ఒక్కరోజులో ఇంత మొత్తం ఎప్పుడూ పడిపోలేదు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో గోల్డ్, సిల్వర్ రేట్లు నేడు స్థిరంగానే ఉన్నా.. సుంకం తగ్గడంతో బంగారం ధర భారీగా పడిపోయింది. గత 6 రోజుల్లో తులం బంగారం ధర రూ.3,800 పతనమైంది. 22 క్యారెట్స్ పసిడి ధరపై 150, 450, 350, 0, 100, 2750 తగ్గింది. 24 క్యారెట్ల 10 గ్రాములపై వరుసగా 160, 490, 380, 0, 120, 2990 తగ్గింది. అంటే ఈ 6 రోజుల్లో రూ. 4,140 తగ్గింది. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులో రూ. 2750 తగ్గి.. తులం రూ.64,950కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాములపై రూ.2990 తగ్గి.. రూ.70,860గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 2750 తగ్గి.. రూ. 65,100 వద్ద కొనసాగుతోంది. 24 క్యారెట్ల ధర రూ.71,010 వద్ద ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,950గా.. 24



క్యారెట్ల ధర రూ.70,860గా నమోదైంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర 64,950గా.. 24 క్యారెట్ల ధర రూ.70,860గా ఉంది. మరోవైపు వెండి ధరలు ఇటీవలి రోజుల్లో పడిపోతూనే ఉన్నాయి. దానికి తోడు సుంకం కూడా తగ్గడంతో కిలో వెండిపై రూ.4000 పడిపోయింది. నేడు కిలో వెండిపై రూ.500 తగ్గి.. 87,500గా నమోదైంది. హైదరాబాద్ నగరంలో నేడు కిలో వెండి రూ.92,000కు చేరింది. విజయవాడ, విశాఖలో కూడా రూ.92,000గా నమోదైంది.

# ఒక్క ప్రకటనతో రూ.19 వేల కోట్లు రాబట్టిన రతన్ టాటా



దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనతో రతన్ టాటా కంపెనీ భారీగా సంపాధించింది. బడ్జెట్‌లో బంగారం, వెండి దిగుమతులపై 6 శాతం పన్నును ఆర్థిక మంత్రి తగ్గించారు. ఆ తర్వాత రతన్ టాటా ప్రీమియం కంపెనీలలో ఒకటైన టైటాన్ వాల్యుయేషన్‌లో రూ.19 వేల కోట్ల వరకు పెరిగింది. వాస్తవానికి.. ఈ ఆర్డర్ తర్వాత కంపెనీ షేర్లలో సుమారు 7 శాతం పెరుగుదల ఉంది. రతన్ టాటా యొక్క టైటాన్ కంపెనీ ఆభరణాల బ్రాండ్ తనిష్క్. దీంతో కంపెనీ షేర్లలో పెరుగుదల కనిపించింది. కంపెనీ షేర్లు ఎంత పెరిగాయి మరియు కంపెనీ మార్కెట్ క్యాప్‌లో ఎంత పెరుగుదల కనిపించిందో తెలుసుకుందాం.

**టైటాన్ షేర్లలో భారీ పెరుగుదల....** రతన్ టాటాకు చెందిన టైటాన్ కంపెనీ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. బీఎస్ఈ డేటా ప్రకారం.. టైటాన్ షేర్లు 6.63 శాతం లాభంతో రూ.3,468.15 వద్ద ముగిశాయి. అయితే, ట్రేడింగ్ సెషన్‌లో టైటాన్ షేర్లు 7.30 శాతం పెరుగుదలతో రూ. 3,490 వద్ద రోజు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. టైటాన్ కంపెనీ షేర్లు రూ.3,252 వద్ద ప్రారంభమయ్యాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది.

**పెట్టుబడిదారులకు భారీ ప్రయోజనాలు...** మరోవైపు, స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు చాలా లాభపడ్డారు. ఉదాహరణకు ఒక పెట్టుబడిదారుడు టైటాన్‌లో 10,000 షేర్లను కలిగి ఉంటే.. ఒక షేరులో రూ.215.55 పెరుగుదల ప్రకారం.. పెట్టుబడిదారుడు 10 వేల షేర్లపై రూ.21,55,500 లాభం పొందాడు. రానున్న రోజుల్లో ఇన్వెస్టర్లు ఈ లాభాలను మరింతగా చూడవచ్చు. కంపెనీ షేర్లు పెరగడం వల్ల కంపెనీ వాల్యుయేషన్ కూడా పెరిగింది. టైటాన్ వాల్యుయేషన్‌లో రూ.19 వేల కోట్లకు పైగా పెరుగుదల ఉంది. ఒకరోజు క్రితం టైటాన్ మార్కెట్ క్యాప్ రూ.2,88,757.16 కోట్లుగా నమోదైంది. ఇది మంగళవారం నాటికి రూ.3,07,897.56 కోట్లకు పెరిగింది. అంటే కంపెనీ వాల్యుయేషన్‌లో రూ.19,140.4 కోట్లు పెరిగింది.

**కంపెనీ షేర్లు ఎందుకు పెరిగాయి?...** బంగారం, వెండిపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 6 శాతానికి, ప్లాటినంపై 6.4 శాతానికి తగ్గించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రతిపాదించారు. ఈ నిర్ణయం తర్వాత, దేశంలోని ఫ్యూచర్స్ మార్కెట్‌లో బంగారం ధరలో 5 శాతానికి పైగా క్షీణత కనిపించింది. మరోవైపు ట్రేడింగ్‌లో వెండి ధర రూ.5 వేలకు పైగా పడిపోయింది. ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు చాలా ఉపశమనం కలిగిస్తుంది.

## ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**బెల్లంపల్లి జులై 24 (నినాదం న్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు)పార్టీ నాయకులు బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతు ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు 4వేలు, వికలాంగులకు 6వేల పించన్ ఇస్తామన్న ప్రభుత్వం మొండి చేయి చూపించిందని, 100రోజుల్లోనే ఇచ్చిన హామీలు పూర్తి చేస్తామన్న ప్రభుత్వం ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగాక పోరా బోడిమల్లన్న అన్న చందంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అదేవిధంగా చదువుకున్న యువతులకు స్కూటీ,కల్యాణలక్ష్మి పథకం కింద1లక్ష రూపాయలు, 1తులం బంగారం ఇస్తామన్న హామీలు సైతం నెరవేర్చడంలో ప్రజలను బురిడి కొట్టించిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రేషన్ కార్డుల ఊసే లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాలకు కూలిన ఇల్లు

**– బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**– మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్**



**బెల్లంపల్లి జులై 24 (నినాదం న్యూస్):** పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన గెల్లి వంశీ అనే వ్యక్తి ఇల్లు గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బుధవారం తెల్లవారు జామున కూలిపోయింది. ఇల్లు కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద పెను ప్రమాదమే తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కాని ఆ సమయంలో ఇంట్లో ఒక10కోళ్లు ఉన్నాయని,అవి చనిపోయినట్లు బాధితులు తెలిపారు. ఇల్లు కూలిపోయిన విషయం తెలిసిన వెంటనే బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్ అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో మాట్లాడి మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు అందజేసేందుకు కృషి చేస్తామని బాధితులకు భరోసా కల్పించి,అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి అందే నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరారు.

## పీడియాట్రిక్ వైద్యులతో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సమావేశం



**మంచిర్యాల టౌన్ జులై 24 (నినాదం న్యూస్):** నస్పూర్‌లో గల జిల్లా కలెక్టరేట్ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు లతో సమీక్ష సమావేశం డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అతుల్ కన్సల్టెంట్ మరియు జిల్లాలోని 18 మంది ప్రైవేట్ ఆస్పత్రుల చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సమీక్షలు వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు కీటిక జనిత వ్యాధులు వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల వ్యాధులను నివారించవచ్చు వాటిపైన మరియు ఆసుపత్రుల నమోదు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారంగా చేయడానికి తగు సూచనలు జారీ చేయడమైనది. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో జ్వరముతో ఉన్న రోగుల వివరములను డెంగ్యూ మలేరియా మొదలైన కీటకజనిత వ్యాధుల వివరములను నమోదు చేసుకొని జిల్లా కార్యాలయానికి తెలియజేయాలి. అదేవిధంగా వారి ఆసుపత్రులలో పిల్లలకి ఇచ్చే వ్యాక్సినేషన్ వివరములను తెలియజేయాలని ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణలో ఆక్ట్ ప్రకారంగా అన్ని వివరములు ఉంచుకోవాలని అన్ని ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వైద్యుల వివరములు అందించే వైద్య సేవలు వాటికి ధరల పట్టికలను ఆసుపత్రిలో బోర్డులు ఏర్పాటు చేయాలని, రోగులకు సౌకర్యాలను కల్పించాలి. ఈ విధంగా అన్ని ఆసుపత్రులు నమోదు చేసుకోవాలని కోరడమైనది జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల మేనేజ్మెంట్ మరియు వైద్యులు పాల్గొన్నారు. పీడియాట్రిక్ వైద్యులు మల్లేష్ , సురేష్ కుమార్, పటేల్, దివ్య, అనిల్ రెడ్డి రఘు వంశీ, శ్రీనివాస్,రాజేష్ పాల్గొన్నారు. ఈ సమీక్షలో వైద్యులు కృపా బాయ్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి పద్మ పిహెచ్ఎన్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు. ఆసుపత్రుల నమోదులో ఎలాంటి సమాచారం కావాలన్నా మాస్ మీడియా అధికారికి తెలియజేయాలి ప్రైవేటు వైద్యుల సహకారంతో జిల్లాలో టీకాల నమోదులో గాని ఇతర కార్యక్రమాల్లో గాని ముందుకు వెళ్లాలని తెలిపారు.



# పారిశుధ్య నిర్వహణతోనే వ్యాధుల నియంత్రణ

### వన మహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లిప్రతినిధి,జులై24(నినాదం):** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ తోనే సీజనల్ వ్యాధులను నియంత్రణ సాధ్యమవుతుందని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ అధికారులతో బుధవారం సమీక్షించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రచారం నిర్వహించాలన్నారు. గ్రామాల్లోప్రత్యేక పారి శుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ తెలి పారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నివాసాల మధ్య నీటి నిల్వలు ఉండ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ఫీవర్ సర్వే నిర్వహిం చి అనారోగ్య తీవ్రత ఉన్న రోగులకు పరీక్షలు నిర్వహిం చాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవం కింద వివిధ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. ట్రీ గార్డులు ఏర్పాటుచేసి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో అన్నదాతలు నిండా మునిగారు

### అహింస గురించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడడం ఆశ్చర్యకరం




**మంథని జులై 24 (నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో అన్నదాతలను నిండా మునిగారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ 100% రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని, దశలవారీగా రుణమాఫీ ప్రక్రియ జరుగుతుందని ఆగస్టు 15 వరకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రైతు రుణమాఫీ ఒకేసారి చేయడం దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని, నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో, నేడు సీఎం రేవంత్ రెడ్డి, నేతత్వంలో కాంగ్రెస్ పార్టీ రైతుల కళ్ళల్లో ఆనందన్ని నింపిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతు రుణమాఫీ జరగలేదని ఆయన ఆరోపించారు. అహింస గురించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడడం ఆశ్చర్యకరంగా ఉందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం లో రక్తపాతం జరిగిందని, దానికి బాధ్యులైన వారికి త్వరలోనే శిక్ష పడుతుందని ఆయన అన్నారు. జీవో నెంబర్ 567 గురించి చెప్పి రైతులను ఆందోళనకు గురి చేయవద్దని ఆయన కోరారు. 567 జీవో ద్వారా ఒకే కుటుంబంలో భార్య భర్తలు ఇద్దరు కలిసి రుణమాఫీ పొంద కుండా, నకిలీ పాస్ పుస్తకాలతో రుణమాఫీ తీసుకున్న వారికి మాత్రమే వర్తించకుండా జీవో తీసుకువచ్చారన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వోడ్నాల శ్రీనివాస్, పోలు శివ, కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, గోటికారి కిషన్ జి, కిష్టయ్య, గుండా రాజు, గుండా పాపారావు, రాజు, మంథని శ్రీనివాస్, నరేడ్ల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముత్తారం మండలంలో కలెక్టర్ పర్యటన

**మంథని జులై 24( నినాదం న్యూస్)** ముత్తారం మండలం పర్యటనలో భాగంగా గురువారం ఉదయం 11.30నుండి 12.30 గంటల వరకు తహసిల్దార్ ముత్తారం కార్యాలయంలో అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు నమోదు చేయాలంటే నేరుగా కలువచ్చని కలెక్టర్ తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు..!

### బీసీ డిక్లరేషన్ అమలు చెయ్యకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం - బిజెపి రామగుండం బీజేపీ పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**గోదావరిఖని జులై 24 (నినాదం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో ప్రభుత్వం ఎర్పడిన ఆరు నెలల్లో బీసి డిక్లరేషన్ ని అమలు చేస్తామని హామీ ఇచ్చీ, ఇప్పటి వరకు అమలు చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారన రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.. అన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఎ ఒక్క హామీని నెరవేర్చకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దీనికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసి మోర్చా ఆధ్వర్యంలో బిజెపి నాయకులంతా కలిసి రామగుండం నియోజకవర్గంలోని అన్నీ మండల రెవెన్యూ కార్యాలయాలలో నిరసన తెలియజేస్తూ ఎమ్మార్వో కి వినతి పత్రాలని అందజేయడం జరిగిందన్నారు.. ఇందులో భాగంగా రామగుండం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో రామగుండం మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారికి వినతి పత్రాన్ని అందజేడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల మానిఫెస్టోలో, ఎన్నికల సమయంలో ఎర్పాటు చేసిన సభలలో ఇప్పటి ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో ఎ ఒక్క హామీని నిలబెట్టుకోలెదన్నారు. బీసీ గణన పూర్తి చేసి బీసి కమీషన్ ఇచ్చిన నివేధిక అధారంగా 23 శాతం ఉన్న బీసి రిజర్వేషన్లని 43 శాతం పెంచుతామని, అలాగే కన్స్ట్రక్షన్ అండ్ మెంటనెన్స్ కాంట్రాక్ట్ ఉద్యోగాలలో 42% అవకాశం కల్పిస్తామని అనడం జరిగిందన్నారు. మెరిట్ తో సంబందం లేకుండా బీసి విధ్యార్థులకి ఉచితంగా విధ్యని అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.. యాదవులకి రెండవ విడిత గొర్రెల పంపిణి కార్యక్రమంలో లబ్దీదారులకి అకౌంట్ల లో రెండు లక్షల రూపాయలని నేరుగా వెయ్యడం జరుగుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.. అన్ని రకాలుగా బీసిలకి హామీలు ఇచ్చీ బీసీలని అనగదొక్కే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని అన్నారు.. దీనికి నిరసనగా ఈ నిరసన కార్యక్రమాలని చేపట్టడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వం ఎర్పడిన ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత ఎర్పడిందని ఇందుకు సాక్ష్యం మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనం అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేరుగు హన్మంతు గౌడ్,క్యాతం వెంకటరమణ మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమన్న,కోడూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్,పిడుగు క్రిష్ణ, జక్కుల నరహరి, అందే రాజ్ కుమార్, జక్కుల ప్రవీన్, పద్మ, మనోహర,అలకుంట మహేష్, గోగుల రమేష్, శ్రీకాంత్ బత్తుల పాల్గోన్నారు.



# పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ రిజెక్ట్!



**మంచిర్యాల టౌన్ జులై 24 (నినాదం న్యూస్):** స్పెషల్ డ్రైవ్ అంటే రిజెక్ట్ చేయడమేనా దానికి అర్థం? అసలు అధికారులు విచారణ చేస్తున్నారా అన్నది మరొక సందేహం? మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలు తొందరగా పరిష్కారం చేయడంలో భాగంగా ముఖ్యంగా ధరణి పోర్టల్‌పై అందులో నెలకొని ఉన్న సమస్యలపై దృష్టి సారించి రైతుల యొక్క బాధలను తీర్చడానికి రాష్ట్రవ్యాప్తంగా ధరణి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. కానీ మన మంచిర్యాల జిల్లాలోని 43350 ధరణి దరఖాస్తులు దాదాపుగా 2019 నుండి పెండింగ్లో ఉన్నట్టు అధికారులందరికీ తెలుసు . కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో దాదాపుగా 21816 అప్లికేషన్లు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అప్రూవల్ అయినట్టు మన జిల్లా రెవెన్యూ అధికారి తెలపడం జరిగింది. అలాగే దరఖాస్తుల యొక్క తిరస్కారం సైతం భారీ సంఖ్యలోని 13024 అప్లికేషన్లు తిరస్కరించబడ్డది. పూర్తిగా మన మంచిర్యాల జిల్లాలో ప్రస్తుతం 70000 పైచిలుకు ధరణి అప్లికేషన్లు వివిధ సమస్యలతో దరఖాస్తు చేసుకున్నవి పెండింగ్లో ఉన్నవి. 4 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ధరణి సమస్యలు 30 రోజుల్లో తీర్చడం అధికారులకు సాధ్యమేనా? ఎందుకంటే ఒక దరఖాస్తు పై చర్యలు తీసుకోవాలంటే దాదాపుగా 10 రోజుల సమయం పడుతుంది. కానీ వేల సంఖ్యలో దరఖాస్తుల 30 రోజుల్లో పరిష్కరించడం అధికారులకు సాధ్యమయ్యే పని అయ్యేటట్టుగా లేదు. ఎందుకంటే వారికి దరఖాస్తుల విచారణ జరపడానికి సమయం తక్కువ ఉండడం ఒక కారణం. అలాగే అధికారులు సైతం ధరణికి దరఖాస్తులను పట్టించుకోకుండా కాలం వెళ్ళదీశారు. రైతుల యొక్క దరఖాస్తులు వేల సంఖ్యలో పేరుకుపోయాయి. మరల మరల రైతులు దరఖాస్తులు చేసుకోవడం వలన ప్రభుత్వానికి కట్టే రుసుము నష్టపోతున్నారు? రైతుల యొక్క నష్టానికి బాధ్యులు ఎవరు రెవెన్యూ అధికారులా ? ప్రభుత్వమా? తెలిపే అవసరం ఉంది. కానీ ఏ రాజకీయ పార్టీలు అధికారం చేపట్టిన సామాన్య ప్రజలకు కష్టాలు తప్పడం లేదు? ఎందుకు ప్రజలు రాజకీయ నాయకులను నమ్మి ఓటు వేయడమే ప్రజలు చేసే తప్పా? కొందరు అధికారులు సైతం సామాన్యుల రైతుల యొక్క రక్తాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారు. ఎందుకంటే వారికి లంచాలు ముట్ట చెప్తేనే ఫైల్ కు ముందు కదిలే పరిస్థితి రెవెన్యూ శాఖలో ఉంది. రైతు లంచం ఇచ్చుకోలేని పరిస్థితి దానివలన తీవ్రంగా నష్టపోతున్నారు. లంచాలు ఇచ్చుకోలేక ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలు పొందలేకపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అలాగే జిల్లా పాలనాధికారులు చొరవ తీసుకొని రైతుల యొక్క కష్టాలకు దారి చూపవలసిన అవసరం ఉంది.

## ఘనంగా కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు



**బెల్లంపల్లి జులై 24 (నినాదం న్యూస్)** తెలంగాణ మాజీ ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు బెల్లంపల్లి పార్టీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ వాజిద్,టౌన్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి,టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అలీ,మాజీ కౌన్సిలర్ రాములు, 2,15,16,వ వార్డుల అధ్యక్షులు సబ్బని అరుణ్,మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్ సీనియర్ నాయకులు సుందర్ రావు, కాంపెల్లిరాజం, భైరం రాజేందర్,సుద్దాల శ్రీనివాస్,ప్రకాష్,టౌన్ మైనారిటీ సీనియర్ నాయకులు సాజిద్,షేక్ సాజిద్,ఎండి ఖలీల్,మీర్జా ఖలీల్,దాగం చరణ్,శంభోది సురేష్, రంగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, జులై 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ లోమాజీమంత్రి కేటీఆర్ జన్మది న వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం బిఆర్ఎస్ శ్రేణులఆధ్వర్యంలో మాజీ మంత్రి క ల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజునుపు రస్కరించుకొని మండల కేంద్రంలోని నెహ్రూ విగ్ర హంవద్ద కేక్ కట్ చేసి స్వీట్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలా జీ రావు,గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు,మాజీ ఎంపీపీ పాల రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,రేవెల్లి తిరుపతి,పసిడ్ల సంపత్,శీలం శంకర్,గొట్టం మ హేష్,సాజిద్,మమ్మద్ రఫీక్,బోయిని రాజ మల్ల య్య,గందే మల్లికార్జున్,సతీష్,ఆరపల్లి రాకేష్, కాంపల్లి రాజు,బైరగోని ప్రభాకర్ గౌడ్ లతోపాటు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొ న్నారు.

## పరిమితులు దాటితే కఠిన చర్యలు

### ఆర్ఎంపీలతో డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్ సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి, 24( నినాదం):** ఆర్ఎంపీలు తమ పరిమితులు దాటుద్దని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. ప్రథమ చికిత్స కు మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దపల్లిలో బుధవారం జిల్లాలోని ఆరెంపీ అసోసియేషన్ సభ్యులతో డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరెంపీలు తమ పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదన్నారు. క్లినిక్, హాస్పిటల్ అని సైన్ బోర్డ్ పెట్టకూడదని చెప్పారు. మెడికల్ షాపులు, ల్యాబ్ లు నిర్వహించరాదని, ప్రిస్క్రిప్షన్ రాయకూడదన్నారు. ఐ.వి.ఫ్లూయిడ్స్ పెట్టకూడదని, యాంటి బయాటిక్స్ మందులు ఇవ్వకూడదని ఆదేశించారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. పరిమితులు దాటితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆరెంపీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస మూర్తి, సభ్యులు రవీందర్ రెడ్డి, కనకయ్య, శంకర్, సదానందం, కె.వి.చారి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో మొక్కలే కీలకం

### డీఎఫ్ వో శివయ్య.



**మంథని జులై 24 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణలో మొక్కలే కీలకమని పెద్దపల్లి డీఎఫ్ వో శివయ్య అన్నారు.. బుధవారం మండలం లోని మచ్చుపేట, ఓడెడ్ గ్రామాల లో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల ను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కూలీలకు రోడ్డు కు ఇరువైపులా ఎంత దూరం లో మొక్కలు నాటలో పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస రావు, సెక్షన్ అధికారి నర్సయ్య, ఎంపివో వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

## ఎలక్ట్రిసిటీ బిల్ మీద సైబర్ నేరగాళ్ల మోసాలు

**మంచిర్యాల టౌన్ జులై 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణ పరిసర ప్రాంతంలో 15 తేదీ 7 నెల 2024 న హైటెక్ సిటీ కాలనీ,మంచిర్యాల కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ అయిన వనం రఘు అనే వ్యక్తి కి ఎలక్ట్రిసిటీ డిపార్టమెంట్ (%ు+చీూణజూ%) నుండి ఒక లింక్ అతని మొబైల్ ఫోన్ కి మెసేజ్ రావడంతో తను అట్టి లింక్ కు ను ఓపెన్ చేయగా ఒక వచ్చినది, వెంటనే సైబర్ నేరగాడు రఘు కు కాల్ చేసి తాము ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి కాల్ చేస్తున్నామని అతని ఎలక్ట్రిసిటీ బిల్ చేస్తు న్నాము అట్టిను మెసేజ్ వచ్చిన నెంబర్ కు మెసేజ్ చేయమని చెప్పగా, వెంటనే రఘు అట్టిని సైబర్ నేరగాడి నెంబర్ కు మెసేజ్ చేసినాడు. ఆతరువాత రఘు యొక్క అకౌంట్ నుండి 5,23,000/- రూపాయలు సైబర్ నేరగాడి అకౌంట్ కు ట్రాన్స్ఫర్ అయిపోయి నాయి. ఈ తరహా కొత్త నేరాలకు సైబర్ నేరగాళ్ళు తెరలేపినారు. రఘు తనకు జరిగిన సైబర్ మోసం నకు సంబంధించి మంచిర్యాల పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయగా, ఇట్టి కొత్త తరహా సైబర్ మోసం పై కేసు నమోదు అయినది. సైబర్ నేరగాళ్ళు రోజురోజుకి కొత్త తరహాలో జనాలను మోసం చేస్తూ టెక్నాలజీ ని ఉపయోగిస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారూ. కావున ప్రజలు అపరచిత వ్యక్తులు పంపే మెసేజ్ లకు రెస్పాన్స్ ఇవ్వడం గాని లేదా వారు పంపే లింక్ లను ఓపెన్ చేయడం గాని చేయరాదు. బ్యాంకు వారు గాని ఇతర డిపార్ట్మెంట్ వారు గాని ఎవ్వరు మెసేజ్ రూపంలో ప్రజలు ఎవ్వరిని సంప్రదించరు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలి. ఈ రోజుల్లో సైబర్ నేరగాళ్ళు ప్రజల అమాయకత్వం ను ఆసరాగా చేసుకొని కొత్త తరహా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల అకౌంట్ ల నుండి డబ్బును కాజేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తమ విలువైన డబ్బును పోగొట్టుకోవద్దని మంచిర్యాల పట్టణ పోలీసులు ప్రజలకు సూచించారు.

## పౌష్టికాహారంతోనే జీవన మనుగడ

### ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్, జులై 24 (నినాదం న్యూస్):** నిత్యం మనం పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకుంటేనే జీవన మనుగడ కొనసాగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసం స్థల అధినేత నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హెల్తీ ఫుడ్,అన్ హెల్తీ ఫుడ్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పౌష్టికాహారం తీసు కోవడం వల్ల వందేళ్లు జీవించారని అని అన్నా రు.ఈ కాలంలో కల్తీ ఆహారం తీసుకో వడం వల్ల ఆయుష తగ్గిపోతుందని,జాగ్రత్తలు తీసుకోక పోతే మానవ మనుగడకు ప్రమాదంతప్పదన్నా రు.విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పౌష్టికా హారం తీసుకోవడం వలన కలిగే లాభాలు,అన్ హెల్తి ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించడంతో విద్యార్థుల్లో చైత న్యం వెల్లి విరుస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు తీసుకునే పౌష్టికాహారంతో ప్రమాదం నుం చి తప్పించుకోవచ్చు అన్నారు.విద్యార్థులు ఎ క్కువగా జంక్ ఫుడ్లకు అలవాటు పడుతూ తమ ఆరోగ్యాలను కాపాడుకోలేక అనారోగ్యాల బారి న పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం తోమంది విద్యార్థులు చిన్నతనంలోనే కళ్లద్దాలను వాడుతున్నారని,ఉబకాయంతో ఎంతో మం ది విద్యార్థులు బాధపడుతున్న సంఘటనలు రో జురోజుకు పెరిగిపోతున్నారని తెలిపారు.మనం తీసుకునే ఆహారం విషయంలో ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులకు రో జూ అరటి పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక ప దార్థాలను అందించాలని కుర్కురేలు ఐస్ క్రీము లు, చాక్లెట్లతో పాటు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులు వి విధ వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమ తులను అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యా ర్థులు ఉన్నారు.




## ఉపాధి హామీలో అక్రమాలు !

### - సామాజిక తనిఖీల్లో వెల్లడి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ (నినాదం):**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం రోజున, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం పై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో, గత ఆర్థిక సంవత్సరం 2023 నుండి 2024 వరకు మండలంలో రూపాయలు 6 కోట్ల 41,87,691 రూపాయల పనులు చేపట్టారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందాలు, 11వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అమలులో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందాలు గుర్తించాయి. 27 గ్రామ పంచాయతీల పరిధిలో 530 పనులు చేపడితే అందులో ప్రతి అంశం లో అవినీతి చోటు చేసుకున్నదని, 54 అంశాల వారీగా ఆయా గ్రామ పరిధిలో చేపట్టిన పనులు, గుర్తించిన లోసుగులు, అవినీతిని సామాజిక తనిఖీ బృంద సభ్యులు ప్రజావేదికలో చదివి వినిపించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పనులలో అవినీతి,అవకతవకలు బహిర్గతమైనాయి. సామాజిక తనిఖీ బృందాలు, ఉపాధి హామీ కూలీలకు చెల్లించే కూలి డబ్బులలో సైతం అవకతవకలు జరుగుతున్నాయని, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ల వలన సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు చెల్లించే కూలీ డబ్బులలో, చిన్న చిన్న పద్దులను బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు చెల్లింపులలో మాస్టర్ వైస్ చెల్లింపులు కాకుండా, గంప గుత్తగా చెల్లిస్తున్నారని, అందరికీ సమానంగా కూలీ డబ్బులు ఇస్తున్నారని, దీనివలన ఎక్కువ పని చేసిన వారు నష్టపోతున్నారని తక్కువ పని చేసిన వారు ఎక్కువ లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా చేసిన పనులలో కొలతలలో భారీ తేడాలు ఉన్నాయని గుర్తించారు. గ్రామపంచాయతీ



పరిధిలోని గ్రామసభల తీర్మానాలకు వారు చేసిన పనులకు పొంతన కుదరడం లేదని తెలిపారు. గ్రామ సభ లలో నిర్ణయించిన పనులు చేయాలని నియమ నిబంధనలు ఉంటే తీర్మానాలకు సంబంధించిన పనులు, మోకా మీద ఉండడం లేదని తెలిపారు. చేసిన పనులకు తీర్మానాలకు పొంతన కుదరడం లేదని తెలిపారు.. గ్రామాలలో రైతులకు నిర్మించి ఇచ్చే పశువుల పాకల నిర్మాణాలు అంచనాల ప్రకారం నిర్మాణం జరగలేదని తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 54 అంశాలలో ఏ ఒక్క అంశంలో కూడా ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు నీయమ నిబంధనలు పాటించడం లేదని తెలపారు. ఈ తనిఖీ లలో బహిర్గతమైన అక్రమాల పై ఫెనాల్టీ 125500రూపాయలు విడినట్లు తెలిపారు రికవరీ 358900చేయనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా 42మంది సిబ్బంది కీ షో ఖాజ్ నోటీస్ లు ఇద్దరు టి ఏ లు, ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆరుగురు మెట్ ల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రజా వేదిక సమావేశంలో డి ఆర్‌డిఏ అధికారి సురేందర్, ఏ.వి.ఓ. కృష్ణమూర్తి, అంబుడ్స్ పర్సన్ సాయి శ్రీ, సోషల్ ఆడిట్ ఏపీసి కే శ్రీధర్, ఎస్ ఆర్ పి డి మహేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రేకర్‌లతో ఫికర్

### ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**మంథని జూలై24 (నినాదం న్యూస్):** ప్రమాదల నివారణ కోసం ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లే వాహనదారుల పాలిట శాపం అవుతున్నాయ్. మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిలో పాత పెట్రోల్ పంపు వద్ద ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో అటు కటారం ఇటు పెద్దపల్లి వెళ్ళే రహదారులపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం ప్రధాన రహదారులపై ఎలాంటి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయకూడదు. ఒకవేళ ఏర్పాటు చేసినా అవి అతి చిన్నగా మాత్రమే ఉండాలి. కానీ ఇక్కడ మాత్రం ఆనకట్ట లాగా పెద్దగా బ్రేకర్లు ఏర్పాటు చేశారు. అయితే ఈ బ్రేకర్స్ వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయనీ వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యల్లో పలు రకాల వాహనాలు నడుస్తుంటాయి. కొత్తగా ఈ రోడ్ పై వచ్చి వెళ్ళే వాళ్లకు బ్రేకర్ ఉన్న విషయం తెలియక దగ్గరికి వచ్చాక అకస్మాత్తుగా బ్రేకులు వేసి వాహనాలను నిలువరించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వాహన వేగాన్ని అదుపు చేసే క్రమంలో పడిపోతున్న సందర్భాలు ఉన్నాయి. కనీసం స్పీడ్ బ్రేకర్స్ వున్న విషయం అయినా ముందస్తుగా తెలిసేలా రహదారులపై సూచికలు ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు..



## జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నల్గొండ బ్యూరో, జులై 24(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని రైతు బజార్ పక్కన ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పెడుతున్న 5 /- రూపాయల భోజనాన్ని పరిశీలించారు. భోజనం చేస్తున్న వారితో భోజనం ఎలా ఉందని ఆయన అడిగారు. ఎక్కడినుండి వచ్చారని, భోజనం ఎలా ఉందని కనుక్కున్నారు. అన్నపూర్ణ క్యాంటీన్ పరిసరాల లో పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ,ఎప్పటికప్పుడు చెత్తా, చెదారాన్ని తొలగించాలని, తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, అలాగే ఒక ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ అధికారులు క్యాంటీన్ చుట్టూ పక్కల ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భోజనం చేసేందుకు వచ్చిన కూలీలు, ఆటో రిక్షా నడిపే వారు, నల్గొండకు వివిధ ప్రాంతాల నుండి వివిధ పనుల పై వచ్చిన వారితో జిల్లా కలెక్టర్ భోజనం ఎలా ఉందని ప్రశ్నించగా, భోజనం బాగుందని, కేవలం 5 /-రూపాయలకే భోజనం పెట్టడం సంతోషంగా ఉందని, అన్నం, పప్పు, ఒక కూర ,చట్నీ ఇస్తున్నారని వారు తెలిపారు. "మాది గుర్రంపోడు మండలం జిన్న చింత గ్రామం. నా పేరు వెంకాయమ్మ మేము వ్యవసాయం చేస్తాము. మందుల కోసం నల్గొం డకు వచ్చాను. ఐదు రూపాయలకే అన్నపూర్ణ క్యాంటీన్లో అన్నం పెట్టడం బాగుంది. అన్నం తో పాటు, ఈరోజు పప్పు, బీరకాయ, సాంబారు, చట్నీ ఇచ్చారు.అన్నం వేడిగా బాగా ఉంది. ఊర్లల్లో మా ఇంట్లో కూడా ఇలా ఉండదు. అన్నంతో పాటు, ఒక వాటర్ ప్యాకెట్ కూడా ఇస్తున్నారు. ప్రభుత్వం అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా 5/- రూపాయలకే భోజనం పెట్టడం మాలాంటి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంది". అన్నపూర్ణ క్యాంటీన్లో 5 /- రూపాయలకు పెడుతున్న భోజనం బాగుంది. ఈరోజు రేపు 5/-రూపాయలకు టీ కూడా రావటం లేదు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడ అన్నం పెడుతున్నారు. ఈ క్యాంటీన్ ద్వారా ఎంతోమంది కూలీలు, చివరికి అడుక్కునేవారు కూడా 5 రూపాయలు ఇచ్చి భోజనం చేస్తున్నారు. 100 రూపాయలు ఛార్జి పెట్టుకొని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి పని కోసం ఇక్కడకు ఎంతో మంది కూలీలు వస్తున్నారు. ఒక్క రోజు పని దొరకదు. అప్పుడు 5 /-రూపాయల భోజనం మాకు దిక్కు అవుతున్నది"- సైదులు అమ్మారెడ్డి గూడెం, కూలి. ప్రభుత్వం అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకు అందిస్తున్న భోజనం ఎంతోమంది ఆకలి తీరుస్తున్నది. ముఖ్యంగా పల్లెటూరు నుండి నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చి భోజనం చేయాలనుకునే కూలీలకు, ఆటో రిక్షావారికి, ఇతరులకు ఇది ఒక అక్షయపాత్రగా నిలుస్తున్నది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.



## ఎన్టీఆర్‌తో డ్యాన్స్ చేయడం అంటే ఇష్టం: జాన్వీ



బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఎన్టీఆర్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశారు. హిందీలో ఆమె నటించిన 'ఉలజ్' చిత్ర ప్రమోషన్లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమితాబ్ బచ్చన్, హృతిక్ రోషన్, విక్కీ కౌశల్ వీరిలో ఎవరితో డ్యాన్స్ చేయాలని ఉందని అడగ్గా.. తనకు ఎన్టీఆర్‌తో కలిసి డ్యాన్స్ చేయాలనుందని మనసులో మాట బయటపెట్టారు. ప్రస్తుతం ఆమె తారక్‌తో కలిసి 'దేవర'లో నటిస్తున్నాను. ఎన్టీఆర్‌తో కలిసి ఓ పాట షూటింగ్ పూర్తయింది. 'తారక్‌తో కలిసి ఓ పాటకు స్టెప్పులేశా. అతని డాన్స్ లో ఈజ్ బావుంది. ఎనర్జిటిక్ హీరో. అతని సపోర్ట్‌తో నేను కూడా అలవోకగా డాన్స్ చేశాను. అమ్మ మంచి డాన్సర్. నాకు కూడా డాన్స్ అంటే ఇష్టం. తారక్‌తో కలిసి స్టెప్పులేశాక మరింత ఉత్సాహం పెరిగింది. ఇప్పుడు రెండో పాట చిత్రీకరణ కోసం, ఆ సమయం ఎప్పుడొస్తుందా అని ఆతురతగా చూస్తున్నా' అని జాన్వీకపూర్ చెప్పారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆయన అభిమానులు, సినీ ప్రియులు ఎంతగా జగైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనుండగా.. కీలక పాత్రలో శ్రీకాంత్‌లో నటిస్తున్నారు. శివ కొరటాల రెండు పార్టులుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



## నినాదం సినిమా

## జక్కన్న సినిమా అంటేనే టాప్

### హాట్ కామెంట్స్ చేసిన రామ్ గోపాల్ వర్మ




తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29. గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు - ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి రాబోతుంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ సినిమాపై రాంగోపాల్ వర్మ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఓ ఇంటర్వ్యూలో ఎస్ఎస్ఎంబీ 29 అన్ని సినిమాలకు బాప్‌గా ఉండబోతుందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు వర్మ. దీని గురించి వర్మ మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ కోసం సాంకేతిక నిపుణుల బృందానికి అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నాడు. మహేశ్ బాబు, రాజమౌళి సినిమా మన ఊహలకు అందని విధంగా ఉండబోతుంద నుకుంటున్నానన్నాడు. ఎస్ఎస్ రాజమౌళి విజయం తెలుగు సినిమాకు సంబంధించినదని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అతడు గుజరాత్ వ్యక్తి అయినా.. తను అలాంటి సినిమాలనే తెరకెక్కించి అవే అత్యున్నత శిఖరాలను వెళ్లేవాడంటూ ఆకాశానికెత్తేశాడు జక్కన్న. ఈ కామెంట్స్‌తో ఎస్ఎస్ఎంబీ 29పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ మూవీలో హాలీవుడ్ స్టార్‌తోపాటు వివిధ భాషలకు చెందిన నటీనటులు కనిపించబోతున్నారని తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమా కోసం మహేశ్ బాబు ఇప్పటికే లాంగ్ హెయిర్‌తో స్టైలిష్ లుక్‌లోకి మేకోవర్ అయ్యాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

## ధనుష్ రాయన్ మూవీపై ఉత్కంఠ



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తోన్న క్రేజీ చిత్రాల్లో ఒకటి రాయన్, ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తోన్న ఈ మూవీలో టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న రాయన్ జులై 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ధనుష్ టీం ఇప్పటికే ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది.తాజాగా మేకర్స్ మరో స్టన్నింగ్ లుక్ విడుదల చేశారు. నుదుటన రక్తపు మరకలు, చెంపకు బ్యాండేజ్‌తో సీరియస్ అవతార్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నాడు ధనుష్. ఇక తమిళనాడు వ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ హాట్ కేక్‌లా మారిపోయాయి. కర్ణాటకలో ధనుష్ కెరీర్‌లో అత్యధిక థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతున్న సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన రాయన్ ఫస్ట్ లుక్‌తోపాటు ఎస్‌జే సూర్య పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. డీ50వ (ఆ50)గా వస్తోన్న ఈ మూ వీకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ మూవీని తెలుగులో ఏసియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పీ రిలీజ్ చేయనుంది. రాయన్ ట్రైలర్‌ను ఇటీవలే లాంచ్ చేయ గా..హై ఓల్టేజీ యాక్షన్ పార్టుతో సాగుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది.

## చిరు మూవీలో ఇంద్ర ట్రెండ్ సెట్టర్



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ముందుంటుంది ఇంద్ర సినిమా. అప్పటివరకు ఫ్యాక్షన్ సినిమాలకు సెట్ కావు.. మాస్ కామెడీ సినిమాలకే మాత్రమే సెట్ అవుతాయి అన్నవాళ్లని ఈ సినిమాతో మూయించాడు మెగాస్టార్. దర్శకుడు బి.గోపాల్ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మించగా చిన్ని కృష్ణ కథను రాశాడు. 2002 జూలై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. దాదాపు ఆ రోజుల్లోనే రూ.55 కోట్ల షేర్ వసూలు చేసింది. చిరంజీవి కెరీర్‌లో అప్పటి వరకు లేనంత కలెక్షన్స్ ఇంద్ర తీసుకుని వచ్చింది. ఇంద్ర విడుదలైన సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఒక పండగ వాతా వరణం ఏర్పడింది. ఇక ఆ రోజుల్లోనే రూ.2000 బ్లాక్‌లో పెట్టి అభిమానులు ఈ సినిమా చూశారంటే ఎంత ఇంపాక్ట్ చేసిందో అర్థంచే సుకోవచ్చు. ముఖ్యంగా మూవీలో వచ్చే షౌకత్ అలీఖాన్, మొక్కే కదా అని పీకేస్తే అనే డైలాగ్స్ అభిమానులను ఉర్రుతలు ఊగించాయి. అయితే ఈ సినిమా విడుదలై నేటికి 22 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా అభిమానులకు గుడ్ న్యూస్ తెలిపారు. ఈ సినిమాను మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆగష్టు 22న ఇంద్ర సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందులో సోనాలి బింద్రే, ఆర్తి అగర్వాల్ హీరోయిన్స్ గా నటించగా.. ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటించాడు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మించాడు.

## అక్షయ్ కుమార్ 'ఖేల్ ఖేల్ మే'



ఒకవైపు వరుస ఫ్లాప్‌లు ఎదుర్కొంటూనే తాజాగా మరో సినిమాను అనౌన్స్ చేశాడు బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్. ఆయన ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'ఖేల్ ఖేల్ మే'. ఈ సినిమాకు ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తుండగా.. కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో తాప్సీ పన్ను, వాణి కపూర్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్, ప్రగ్యా జైస్వాల్, ఫర్దీన్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది అతి పెద్ద ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కి 'హలో' చెప్పండి! అంటూ పోస్టర్ కింద రాసుకోచ్చింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మూడు జంటల నేపథ్యంలో సాగే కామెడీ డ్రామా అని తెలుస్తుంది. ఈ చిత్రం 2016 ఇటాలియన్ కామెడీ థ్రిల్లర్ 'పర్ఫెక్ట్ స్ట్రేంజర్స్ కి రీమేక్. అయితే ఇండిపెండెన్స్ బరిలో ఇప్పటికే బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి కలిపి ఐదు సినిమాలు బరిలోకి దిగుతున్నాయి. ఇందులో మూడు బడా సినిమాలో ఉండగా ఈ లీస్ట్‌లో అక్షయ్ కుమార్ సినిమాలో నాలుగుకు చేరింది. తెలుగు నుంచి రవితేజ మిస్టర్ బచ్చన్, రామ్ పోతినేని డబల్ ఇస్మార్ట్ వస్తుండగా.. ఇక తాజాగా 'ఖేల్ ఖేల్ మే వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ రానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741